Mr Speaker:—Before I give consent, I have given opportunity to the Members to express . . .

Sri A Sriramulu —Presuming that we have secured the consent of the Hon'ble Speaker we are proceeding to the next stage.

Mr. Speaker—Are you also on th same noint?

Sri C.V K Rao:— You have already given permission that the Members who have given notice of the adjournment motion to have their say. Now that cannot be questioned.

Mr. Speaker.—That is over now

Sri C V K Rao—My submission is that nobody should stand in your way in giving your consent My appeal is under Rule 64 It is fit and proper that you should give consent

Mr Speaker —I think I have understood you when you spoke in the beginning That is what you are repeating again

Sri C V K Rao —Somebody wanted to make you deviate from the noble stand you have taken On that I want to strengthen the Hon'ble Speaker and I say that is fit and proper, highly urgent because the entire country has seized of the particular situation and therefore, give the permission.

Mr Speaker:—I am very grateful to you

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇది రీసెంటు అక్కరెన్సు. దీనికి 2 నేచర్సు ఉన్నాయి.

This is a continuous process and also culmination of things. ఈ హౌసు పాసు చేసిన లాండు రిఫారమ్సు చట్టాన్ని కాంక్రీటు చేసే ప్రయత్నం ఇది. పబ్లికు ఇంపార్టెన్సు ఉన్నటువంటిది. కాబట్టి తమ కన్సెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

Sri M Narayana Reddy.—Sub-Rule 7 of Rule 64 :

"The motion shall not deal with any matter which is under adjudication by a Court of Law having jurisdiction in any part of India;"

whereas Rule 65 deals with Motion for discussion on matters before Tribunals, Commission etc In the main body of the Rule, no where the word 'court of Law' is used Even with regard to Tribunals and Commissions, the discreation of the Speaker is again mentioned in the provison You must hold that when it would not prejudice a matter pending before Tribunal or Commision; then only you can give consent to that

Secondly the accused has filed a petition for bail which has been rejected. There is no scope or occasion for admission of adjournment motion but in view of the importance of the matter, you can treat this motion under Rule 341 and the Minister concerned may make a statement

Sri C V K Rao —In the same Rule you have got discretionary power

Sri Konda Lakshman Bapuji —Sir, 'adjudication' will not be applicable unless charge-sheet is filed. That is the interpretation of law. Adjudication stage will come only when the charge sheet is file

Merely issue of FIR will not give a status of adjudication to the situation When that is case, sub-rule 7 is not applicable here Therefore, the point of order is itself not correct As far as urgency is concerned, now there is no doubt there is urgency and importance also But I personally feel, it is not the urgency of that standard or type where the House should be adjourned Some other method may be found to discuss the matter

Sri C V K Rao —Is Bapuji a big land-lord ?

Sri Kudipudi Prabhakara Rao —Whether it is a point of order or not, it is upto the chair to decide It is not for Mr Bapuji to decide and he is not the competent person

Mr Speaker.—Any body can say You can also express your view.

Sri Kudipudi Prabhakara Rao —It is the prerogative of the chair to decide

శ్రీ ఎమ్ ఓంకార్ :—శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారు ఒక భాగం గురించి చెప్పారు. ఇప్పుడు శ్రీ నారాయణ రెడ్డిగారు రూలు 65 కోర్టు ఆఫ్ లా లేదని అంటున్నారు అందులో క్లియర్‌గా ఉంది.

Mr Speaker —I am not going to decide the question on the point raised by Mr M Narayna Reddy, if that is the only methed that must determine the entire question, then of course it is a question which I have to decide. Apart from that you are aware that where an adjonrnment motion is concerned, unless I find the material that has been placed before me that there are lapses on behalf of the Government in this matter, I cannot allow any adjournment motion

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్ష, ఈ సమస్య 72 నుండి వస్తున్నది. గవర్న్‌మెంట్ దీనిని నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. ఇపుడు ఉన్నదానిని హషప్ చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది. అందువల్ల దీని ఎమర్జెన్సీ చాలా ఉంది.

Mr. Speaker —I have heard you and I have followed you. I am refusing my consent. If you want, I will pass orders tomorrow. 10-40 a m. Anyway, this is over now.

శ్రీ జె వెంగళరావు :—అధ్యక్ష, ఇపుడు మీరు రూలింగు ఇచ్చిన తర్వాత, డెసిషన్ ఇచ్చిన తర్వాత—దానిపైన మాట్లాడటం ఎందుకు ?

Mr. Speaker .—'I am refusing consen' I have said. Now under 341 . ..

Sri C. V. K Rao :—We have got to protest against this way of things Sir.

Mr. Speaker .—You want my permission for that also?

Sri C V K Rao ,—I would like to impress on you that this is a vital matter. As a protest we want to walk out,

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —మీరు ఇచ్చిన రూలింగుకు మేము విచారం ప్రకటిస్తూ వాకవుట్ చేస్తున్నాము

(Sri N. Srinivasul Reddy staged a walk out,)

(Sri V Srikrishna and the other C.P.I. Members present, staged a walk out)

శ్రీ ఎం. ఓంకార్ — అధ్యక్ష, ఇది ప్రజలందరిని బాధించే విషయము. వ్యవసాయ కూలీలకు, రైతులకు సంబంధించిన సమస్య ఇటువంటి ముఖ్యమైన విషయానికి తమరు అనుమతి ఇవ్వనందుకు మేము వాకవుట్ చేస్తున్నాము.

Sri C.V K Rao .—At least time may be allotted for discussion on this matter, Sir,

శ్రీ జె. వెంగళరావు —అధ్యక్ష అనటి రూలు ప్రకారం అడ్జర్న్మెంటు మోషను 20 మంది ఒప్పుకోవాలి అంత మంది ఎక్కడ వున్నారు?

Mr Speaker —That does not arise now It is only if I give permission.

Sri C V.K. Rao.—Under rule, you have got to put it to the House Sir.

Mr Speaker —341, Mr N Venkatratnam ...

Sri A Sriramulu —I am raising a point of order Sir The consent under rule 62-- I am referring to rule 62-- for moving the adjournment motion .....

Mr. Speaker:—That is over now

Sri A Sriramulu —It is not correct Sir,

Mr. Speaker—I am sorry, I am not allowing. I will not allow you I have said, there is something if you had said something Now I need not give you further opportunity. As a matter of fact, I would have ruled out without giving opportunity to you. Now 341 please

Sri C.V.K Rao—I raise a point of order. You are giving under rule 66 Very well. Kindly follow the rule in toto. 'Provided further that where the Speaker has refused his consent'.

Mr Speaker —I will not allow you to speak on this now after having given my ruling. I am sorry

Sri C.V.K Rao —You are the speaker You are the Presiding authority. Everything lies in you. If you treat me like this, how am I to function in this House?

re. Reinstatement of Sri I B Ramakrishna Rao and Sri K R Amos, Andhra and Telangana N. G Os. Leaders.

Mr Speaker —What I am trying to tell you is I have alaeady given an order It may be, in your view, an order which does not consider several aspects of the matter or sevesal rules have not been brought to my notice You will certainly have an apportunity to bring it to my notice to correct me on a future occasion

Sri A. Sriramulu —The rule is disappointing

Sri C V K Rao:—Point of order When you do not give me permission, the only course open to me is to walk out and there is no other course, I am sorry to resort to this

Mr Speaker —I would request you not to walk out It is left to you

(Sri C V K. Rao staged a walk out at this stage)

Smt J Iswari Bai —Only on this adjournment motion I want to speak.

Mr Speaker —Not on this adjournment motion It is over

MATTERS UNDER RULE 341

re. Reinstatement of Sri I.B Ramakrishna Rao and Sri K R. Amos, Andhra and Telangana N G Os Leaders

*Sri N Venkataratnam —On 19th March, the Chief Minister of Andhra Pradesh, Mr Vengal Rao, announced that the State Government would reinstate before the month end Mr I B Rama-Krishna Rao and Sri K.R. Amos,the Andhra and Telengana N G Os. leaders who were sacked at the height of the separatist agitation in the two regions by recourse to special provisions under the constitution and by declaring this important announcement in the Seventh Anuual Conference of the N.G.Os. at Vijayawada and I am sorry to say that the Hon'ble Chief Minister has done a grave illegality and a grave impropriety. While everybody is happy that these two unfortunate people were taken into service again, the Chief Minister ought to have done this according to the provisions of the Consti.ution which has not been adhered to. I would like to submit that it is an admitted fact that these two unfortunate employees were dismissed from service while taking recourse to Ar 311 (2) (c) of the Constitution and the Hon'ble Chair well knows that under Art 310(1) "except as expressly provided by the Constitution when person who is a member of the civil service shall hold the office during the pleasure of the Government That is Art. 310(1). Art 311 is a provision, as you are well aware

that "no person shall be dismissed from service unless an opportunity is given" and Art 311 (2) is a provision to Art 311, *i e*, "Where the
10-50 a m President or the Governor, as the case may be is satisfied that in the interest of the security of the State, it is not expedient to hold such enquiry".

శ్రీ జె. వెంగళరావు — వెంకటరత్నంగారికి నేను ధన్యవాదాలు చెప్పాలి. లీగల్ పొజిషన్ వారు చెప్పారు నాకు తెలుసు. సి.వి.కె రావుగారు లేపుకుండా రూల్ 341 క్రిందగాని ప్రివిలేజ్ మోషన్‌గాని తీసుకువస్తారని ఆ అనౌన్స్‌మెంట్ చేసి స్టేజ్ దిగుతూనే చెప్పాను వెంకటరత్నంగారని అనుకోలేదు నేను మంచి ఉద్దేశ్యంతో చేశాను,చాల జాగ్రత్తగా మాట్లాడాను నేను లాయర్‌ను కాను. నేను చెప్పిన మాటను యాక్షన్‌కు ట్రాన్స్‌లేట్ చేయడానికి లా డిపార్టుమెంట్ యున్నది; సెక్రటేరియట్ యున్నది అడ్వకేట్ జనరల్ యున్నారు దానిలో యిబ్బంది ఏమి లేదు. లీగల్ ప్రొసీజర్ అంతా అడాప్టు చేశాము అనాడు శ్రీరాములుగారు ఉండగానే అనౌన్స్‌మెంట్ చేశాను వారిని రియిన్‌స్టేట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేసినది. ఈ నెలాఖరు లోపల ఆర్డర్స్ యివ్వబడతాయి. ఆ ఆర్డర్స్ గవర్నరు గారికి అడ్వయిజ్ చేసి పంపించాను ఒప్పుకున్నారు. జి. ఓ. లు రెండు గవర్నరు గారి సంతకంతో రిలీజ్ అయినాయని చెపుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—గవర్నరుగారు ఒప్పుకున్నారు. ఆర్డర్స్ యిస్యూ చేశాము అన్నారు. The Cheif Minister has now stated that the Government has now accepted the recommendations of the Council of the Ministers My submission is "that unless the Government accepts it" —all right The Chief Minister is not entitled to announce it.

శ్రీ జె. వెంగళరావు :— వారు పాయింట్ రెయిజ్ చేశారు. వారిద్దరిని రియిన్‌స్టేట్ చేయడానికి గవర్నమెంట్ అంగీకరించింది అని చెప్పాను. కాన్‌స్టిట్యూషనల్‌గా ఆర్డర్స్ యిస్యూ చేశాను.

Mr Speaker :— We are not going into that question, nor am I competent to say anything about it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఇదే కాదు. లాస్టు సెషన్‌లో కూడ తీసుకు వచ్చాను. అప్పుడు డిప్యూటి చీఫ్ మినిస్టర్ సుబ్బారెడ్డిగారు ఉన్నారు. కె. ఆర్. అమోస్, ఐ. వి. రామకృష్ణారావు, వీరు చేసిన నేరం అంత ఏమి యున్నది. వీరిని ఎందుకు సస్‌పెండ్ చేయాలి? మన మంత్రులు ఇందిరాగాంధిని లెక్క లేకుండా

తిట్టరాని మాటలతిట్టి వారు మరల మినిస్టర్స్‌గా పదవిలో వచ్చినారు. వీరు చేసిన పొరపాటు ఏమిటి? రియిన్‌స్టేట్ చేయకుండా ఉన్నారని అప్పుడుకూడ తీసుకువచ్చాను. నాకు చాలసంతోషం గవర్నరు ఆర్డర్స్ తీసుకొని గవర్నమెంట్ రియిన్‌స్టేట్ చేసినది. దాని విషయంలో సంతోషపడుతున్నాను 6, 7 సంవత్సరాల నుంచి సస్పెన్షన్‌లో పెట్టారు వారి సర్వీస్ కౌంట్‌కావాలి. 6, 7 సంవత్సరాల నుంచి డబ్బు కూడకట్టి యివ్వాలని కోరుతున్నాను. శాలరీస్ యివ్వాలి వారు పేదవారు గొప్పవారుకాదు. ఎన్ జి. ఒ స్ దీనికి కూడ ఒప్పుకొని ఎనౌన్స్ చేస్తారని ఆశిస్తున్నాను

Sri A. Sriramulu :—I have been in this House for the past three years. But I have not got a single opportunity to congratulate the Chief Minister.

Mr. Speaker ,—Why ?

Sri A. Sriramulu ,—Occasion did not come I am now happy My friend Mr. Venkataratnam has given me an opportunity to openly congratulate the Chief Minister. With a view to maintain good relations with their staff, it is necessary not only in the interests of the Ministry but also in the interests of the people. This is a pre-requisite for an efficient administration An efficient administration is intended for the service of the people.And by this delay already there was a lot of 11-00 a.m. apprehension There was lot of unrest among the services and the Chief Minister did the right thing at the right time in restoring the confidence in the employees and restoring the confidence in the employees Union I am sure, this will be the beginning of a new chapter in regard to the relation between the Government and the Employees That is why I take the opportunity of again congratulating the Chief Minister I do not know whether I wonld get anotner opportunity before my term expires But. this is an opportunity given to me

శ్రీమతి జె. ఈశ్వరీబాయి .—రూల్-341 క్రింద నేను యిది ఇచ్చాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు వారు ఏమీ చెప్పలేదు.

శ్రీ జె. వెంగళరావు:—రిఇన్‌స్టేట్ చేస్తూ జి. ఒ యిచ్చారని, మీకెవరికీ చెప్పకుండా ఒక మంచిపని చేసినందుకు సంతోషపడకుండా యింకా ఆడిగితే ఏమనాలి.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—నేనుకూడా వారిని కంగ్రాచ్యులేట్ చేస్తున్నాను దానితోబాటు సస్పెన్షన్ పిరియడ్‌కు ఈ డా వారికి జీతాలుకట్టి యివ్వాలి.

శ్రీ జె. వెంగళరావు :—ఆ క్రెడిట్ మీకెందుకు ? నేను అదంతా చూస్తాను.

re : Leakage of M. B B. S Entrance Examination Papers.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి —అధ్యక్ష, ఇది స్పష్టంగా జరిగిన విషయం ఒకవేళ మంత్రిగారి దృష్టికి రాకపోయివుండవచ్చుగాని 5 వేలకు, పదివేలకు ముందు రోజు, రెండు రోజులకు ముందు కూడా యీ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలు బాహాటంగా అమ్మబడినవి దీనివల్ల బాగుపడిన వారెవరూ బయట పెట్టుకోరు అందువల్ల ఏ సిబిఐ ద్వారానో క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేయిస్తేతప్ప—వీరికి ఎవరో పోయి విచారణ చేస్తే—పేపర్ కొన్నవారు కొన్నట్లు చెప్పరు, ఉత్తీర్ణులైన విద్యార్థులెవరూ చెప్పరు కాబట్టి, దీనిపై క్షుణ్ణంగా పరిశీలించి, డిపార్టుమెంటు ఎంక్వయిరీ కాకుండా, సిబిఐ కి రిఫర్ చేస్తే బాగుంటుందని నేను మంత్రిగారిని ప్రకటన చేయవలసినదిగా కోరుతున్నాను

8-50 a.m

శ్రీ సి. వి. కె. రావు —అధ్యక్ష, నేను కూడా నోటీసు యిచ్చాను ఇంతకు ముందు ఎం బి బి యస్ కోర్సుకు ఎడ్మిషన్స్ విషయంలో గోల్‌మాల్ జరిగిందంటే తక్షణమే కొంత మందిని న్యాయంగా కొన్ని చోట్ల—అక్రమంగా కొన్ని చోట్ల రాఘవేంద్రరావుకు సంబంధించి—సస్పెన్షన్, లీవ్‌పై పొమ్మనడం, వారికి చాలా మనోవేదన కలిగించడం జరిగింది. పరిస్థితులన్నీ బాగుపడినవి, ఇంప్రూవ్ అవుతున్నవి, నీతి నియమాలు వున్నవని మనం చెప్పాము, అయినప్పటికి కాంగ్రెసు సభ్యులే యీ విధంగా పేపర్సు లీక్ అయిపోయిన వని ప్రకటన యిచ్చారు. ఆయన విత్‌డ్రా చేసుకోవడం లేదని నేను అనుకుంటున్నాను హైదరాబాద్ సిటీలో కూడా యీ ఎగ్జామినేషన్ పేపర్స్ లీక్ అయినవని నేను విన్నాను రు. 150—200లకు అమ్మారని విన్నాను మంత్రిగారికి నిజంగా యిట్లా జరగకూడదనే ఉద్దేశం వుండవచ్చు, ఇది జరగాలని మంత్రిగారికి ఉంటుందని నేను అనుకోవడం లేదు ఎప్పుడయితే యీ వదంతులు బయలు దేరినవో దీనిపై నిజానిజాలు తెలుసుకోవడం చాలా అవసరం లేకపోతే, నిజంగా జరిగితే దానిని కప్పిపుచ్చడమే అవుతుంది. అందుచేత దీనిపై ఎసిబి చేత ఎంక్వయిరీ కండక్ట్ చేయించడం మంచిది. తద్వారా నిజానిజాలు యీ హౌస్‌కు తెలియజేయడం మంచిదని నేను భావిస్తున్నాను. అందుకు మంత్రిగారు సిద్ధపడతారని నేను ఆశిస్తున్నాను

శ్రీ కె. రాజమల్లు —అధ్యక్ష, ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్స్ 23వ తేదీన జరిగినవి వాటి రిజల్ట్స్ రావడానికి మధ్య పదిహేను పదహారు రోజులు వున్నవి ఒక కంప్లెయింట్ కూడ నాకుగాని, అక్కడ ప్రిన్సిపాల్ గారికిగాని రాలేదు. రూమర్స్ మొన్నమొన్ననే బయల్దేరినవి. నేను కూడ రూమర్స్ విన్నాను. వెంటనే అదేమిటో తెలుసుకోవడానికి నేను ప్రయత్నం చేశాను ట్రంక్‌కాల్‌చేసి అటువంటి కంప్లెయింట్స్ ఏమైనావున్నాయా? అని అడిగాను దీనికి ఎక్కడా ఆధారాలు లేవు ఎక్కడయినా కాంక్రీట్‌గా వుంటే నేను ఎంక్వయిరీ చేయించడానికి వెనక్కు పోనని మనవిజేస్తున్నాను ఈ రూమర్స్ విరాధారమైనవి. దీనిలో బలం లేదు. గౌరవ సభ్యులు ఏదయినా ఇన్‌ఫర్మేషన్ యిస్తే, దానిపై ఎంక్వయిరీ జరిపించడానికి నేను వెనక్కు—పోనని మనవిజేస్తున్నాను.

CALLING ATTENTION MATTERS

re: Stoppage of Water Supply from the K C canal to the tail-end Villages

Sri E Ayyapu Reddy:—Sir, I am very happy to state that by prompt action of the entire department right from the Chief Engineer to the Assistant Engineer, water was supplied just in time to save second crop at the tail-end of Tudicherla channel system though here and there some ryots lost their crops because the water came too late to save their crop At any rate, on behalf of those ryots who had despaired that they would lose their crop, I render my thanks to the Chief Engineer, Superintending Engineer, Executive Engineer and the Assistant Enginger whose prompt action saved the standing crop This has been a recurring problem, a chronic problem and on this occasion it is necessary to impress on the Government the imperative necessity to find a permanent solution by adopting the three steps which we have been advocating for the last decade

The first step is to go in for a balancing reservoir which is a must to stabilise the ayacut under the K C Canal The second step is to have a better and more effective control of the Tungabhadra dam The crisis this year arose purely on account of the fact that at the Tungabhadra dam the Karnataka Government was able to stop the flow of water in the Tungabhadra even though there was plenty of water in the reservoir The third step is to go in for finalisation of the ayacut and to introdnce a system of by-ennial and triennial crop pattern of giving second crop water Unless these three steps are taken, a permanent solution cannot be found Because of the prompt action taken they were able to save the standing crop This is bound to recur and I hope the Government would immediately devote itself towards the three steps I have mentioned

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అధ్యక్ష, నేను దీనిని గురించి ఫిబ్రవరి 27 వ తేదీన కూడా ఒక స్టేట్‌మెంటు చేయడం జరిగింది కానీ యీ మధ్యనే ఫిబ్రవరి 11 వ తేదీన మాత్రం కర్నాటకలో ట్రాన్స్‌ప్లాన్టేషన్ ఉన్నందువల్ల కొంచెం యిబ్బంది కలిగింది ఇప్పుడు పొజిషను యింప్రూవ్ అయినది. We get 20,000 cuseces of water It is a matter of week days I thank the Member for making a statement congratulating the Engineer. We have to provide 9,000 cusecs of water in he balancing reservoir, తరువాత, రిలోకలైజేషను గురించి మనవి చేశాను దీని విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయడమే కాకుండా, ఒక కమిటీని వేయాలని, మళ్లా కమిటీలు అధికంగా, చేయడమెందుకని దానికి సంబంధించిన ఇంజనీర్సును పంపించి తొందరగా రిపోర్టు యివ్వమనడం జరిగింది. పరిశీలన చేస్తాము, ఎంతవరకు వీలుంటే అంతవరకూ తొందరగా రీలోకలైజు చేయడం కాని లెఫ్టు ఓవర్ కమాండబుల్ ఏరియా వుంటే ఎంతవరకు చేయగలమనేది చూచి చేస్తాము We can improve that ayacut. We can see the left over commendable area. That problem can be veiby balancing reservoir.

శ్రీ ఎం సుబ్బారెడ్డి :—అధ్యక్ష, తుంగభద్ర ఆనకట్ట కట్టి చాలా రోజులైంది దానిపైన షట్టర్సు పెట్టారు అవన్నీ యిప్పుడు వాష్ అయిపోయాయి ఆనకట్ట పెంచకపోతే తక్కువ నీరు పోతుంది వాటర్ స్కేర్సిటీ వచ్చినప్పుడెల్లా మొదట షట్టర్సు పెట్టిన లెవెలుకు ఆనకట్ట పెంచే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తరువాత యీ కెనాలుకు వేసిన ఎలైన్‌మెంటు అక్కడక్కడ పోయింది నీరంతా రివర్‌కు పోతుంది. వాగు ద్వారా నీటి సప్లయి చేస్తున్నారు. అనాథరైజుగా 200 పంప్‌సెట్స్ ఏర్పాటైనట్లు సమాచారం వున్నది. దానిపైన లోకలైజు చేయడమా లేకపోతే నీరు ఎట్లా యివ్వాలనేది ప్రభుత్వం యిన్వెస్టిగేటు చేయించవలసిన అవసరమున్నది బాలెన్సింగ్ రిజర్వాయరు వెంటనే చేకప్ చేస్తామని మంత్రిగారు చెపిఏ నందుకు వారికి ధన్యవాదాలర్పిసూ విరమిస్తున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—మొత్తం వున్న వాటర్ లోకలైజు చేసిన ఆయకట్టుకు సరిపోతుంది. మధ్యలో కమాండబల్ ఏరియా వదలడంవల్ల అనాథరైజ్డ్ కల్టివేషను వస్తోంది కాబట్టి నాన్ సీజనులో వాటరును నిలవ చేసుకోవాలి బాలెన్సింగ్ రిజర్వాయరు ఏర్పాటువల్ల ఆ సమస్య తీరుతుంది ఆ పని చేస్తున్నాము. ముగత ఆనకట్ట విషయంలో ఎగ్జామిన్ చేసి చర్య తీసుకోవలసినదిగా చీఫ్ ఇంజనీరుకు చెబుతాను.

re : Supply of Sugar Cane to the V.V S Sugar Factory, Chagallu from the non-zone areas

శ్రీ ఎ. హనుమంతరావు :—అధ్యక్ష, చెరకు పంట ఎన్ని మాసాలలో మెచూర్ అవుతుంది, ఎన్ని మాసాల కాలంలో క్రషింగ్ చేయాలనేది గౌరవ మంత్రిగారికీ, రైతులకూ బాగా తెలుసు చాగల్లు ఫ్యాక్టరీ ఏరియాలో చెరకు పంట జనవరి నుంచి యీ నాటివరకూ—మార్చివరకూ క్రష్ అవుతోంది. చాగల్లు ఫ్యాక్టరీ రోజుకు నాలుగు వేల టన్నులవరకూ అడడానికి ప్రభుత్వం పర్మిషను యిచ్చింది కాని చాగల్లు ఏరియాలో కావలసినంత చెరకు నిలవ వుండగా కూడ యితర జిల్లాల నుంచి నాన్-జోన్ ఏరియా నుంచి ప్రతి రోజూ చెరకు తెప్పించుకొని ఆడడం జరుగుతున్నది. జోన్ ఏరియాలోని చెరకు కొనకుండా నాన్-జోన్ ఏరియా అయిన తూర్పు గోదావరి జిల్లా నుంచి రోజుకు 500-600 టన్నులు తీసుకవచ్చి క్రష్ చేయడం జరుగుతున్నది జోన్ ఏరియాలోని చెరకు రైతుల నుంచి చెరకు తీసుకొని క్రష్ చేయాలని ఎగ్రిమెంటు వుండగా కూడా వారిని వదలిపెట్టి యీ విధంగా చేయడం జరుగుతోంది ఇక్కడ జనవరి, డిసెంబరు నెలలలో కట్ చేయవలసిన చెరకు కట్ చేయకుండా యిబ్బంది పడుతున్నారు సుమారు ఒక నెల క్రితంనుంచీ కూడ గౌరవ మంత్రిగారికీ, డిపార్టుమెంటుకూ కూడా మేము పిటిషన్సు యిచ్చి వున్నాము. మంత్రిగారు యింతవరకూ కూడ నాన్-జోన్ ఏరియా నుంచి వచ్చే షుగర్ కేన్‌ను ఆపుచేయలేకపోతున్నారు. ఎగ్రిమెంటు యిచ్చిన రైతుల దగ్గర చాలినంత కేన్ ఉన్నప్పటికీ అది తీసుకోకుండా వీరిని యిబ్బంది పెట్టడం

re: Supply of sugarcane to the V V S. Sugar Factory, Chagallu from the non-zone areas.

జరుగుతున్నది దీనినరికట్టించి నాన్-జోన్ ఏరియా నుంచి కేన్ తీసుకురాకుండా మంత్రిగారు హామీ యిస్తారా ?

శ్రీ జె చొక్కారావు :—అధ్యక్ష, చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ జోన్ ఏరియా బయటనుంచి చెరకు తెస్తున్నారనే ఫిర్యాదు గౌరవ సభ్యులు మా దృష్టికి తెచ్చిన వెంటనే కేన్ కమిషనరుకు చెప్పడం, క్రింద అసిస్టెంటు యిన్‌స్పెక్టరు దర్యాప్తు చేయడం, ఆ దర్యాప్తులో రెండు మూడు లారీలు అట్లా వస్తున్నాయని ఆయన తెలుసుకోవడం, ఫ్యాక్టరీ వారికి ప్రాసెక్యూషను నోటీసు యివ్వడం కూడా జరిగింది. జిల్లా కలెక్టరును టెలిగ్రాం ద్వారా, వ్రాత పూర్వకంగా కోరడం జరిగింది. డైరెక్టరుగారు చెప్పారు మొన్న కలెక్టరుగారు యిక్కడకు వచ్చినప్పుడు కూడ స్వయంగా చెప్పినాను. సివిలు సప్లయిల చక్‌పోస్టులున్నా అవి సరిపోవని, దీని కోసం ప్రత్యేకంగా ఒక చక్‌పోస్టు పెట్టాలని కూడా నిర్ణయం జరిగింది. 14-3-75 నుంచీ చక్‌పోస్టులు వున్నవి ఈ మధ్యనే కలెక్టరు నుంచి కూడా బయటనుంచి చెరకు రాకుండా నిరోధం చేస్తున్నామని కూడా సమాచారం వచ్చింది. ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు, బయటనుంచి రాకుండా నిరోధించారు

శ్రీ ఎ హనుమంతరావు :—14-3-75 నుంచి చక్‌పోస్టులు పెట్టామన్నారు సివిలు సప్లయిల చక్‌పోస్టులు గోదావరి అవతలినుంచి వచ్చే లారీల విషయంలో నంబరు వేసి ఏ ఫ్యాక్టరీకి వెడుతున్నాయనేది వ్రాసిపెట్టేటట్లుగా వున్నదా లేక అవి కాకుండా వేరే చక్‌పోస్టులు పెట్టించారా ?

శ్రీ జె. చొక్కారావు :—ఆ చక్‌పోస్టులు కాకుండా వేరే స్టాపును కూడా పెట్టి అగ్రికల్చరు డిపార్టుమెంటుకు సంబంధించిన స్టాపునుపెట్టి బయటనుంచి చెరకు రాకుండా చక్ చేయడం జరుగుతోంది

శ్రీ ఎన్. వెంకటరావు :—తూర్పు గోదావరి జిల్లా నుంచి వచ్చే చెరకు ఆగిపోవాలనేది విషయం నాన్-జోన్, ఎగ్రిమెంటు లేని రైతుల నుంచి వచ్చే చెరకును ఆపుతున్నారా అనేది ప్రశ్న. 14-3-75 నుంచి చక్‌పోస్టులున్నాయి అంటున్నారు. నాకు నిన్న వచ్చిన వార్త ఏమంటే —లారీలు యధాతథంగా వస్తూనే వున్నాయని. ఈనాటి నుంచి అయినా ఆపుచేస్తామని సభలో మంత్రిగారు హామీ యిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—గౌరవ సభ్యులు యిదివరకు కూడా చెప్పారు చక్‌పోస్టులు పెట్టడం, వచ్చేదానిని రాకుండా ఆపడం, యిదివరకు తెచ్చినదానిని గురించి ప్రాసెక్యూషనుకు నోటీసు కూడా జారీ చేయడం జరిగింది. ఇంక, వారి సమాధానం రావలసియున్నది. వచ్చిన తరువాత యాక్షను కూడా తీసుకుంటాము. ఇంకా ఎక్కడ నుంచైనా వస్తోందంటే—మళ్లా జిల్లా కలెక్టరుకు కూడా చెప్పడం జరిగింది. ఇన్ని కట్టుదిట్టాలు వుంటే కూడా యింకా వచ్చిందంటే—ఆరికట్టడానికి ప్రయత్నం గట్టిగా చేస్తాము.

శ్రీ ఎ. హనుమంతరావు —అసిస్టెంటు షుగర్ ఇన్‌స్పెక్టరు ఒక రిపోర్టు యిచ్చారు రెండు లారీలు మాత్రం పట్టుకున్నాము అన్నారు. ఆ రెండు లారీలను పట్టుకున్నందుకు ఆ ఫ్యాక్టరీవారు తమకున్న పలుకుబడి ప్రాబల్యాలనుపయోగించుకొని ఆ అధికారులను బదిలీ చేయించడానికి ప్రయత్నం జరుగుతోందని మాకు వార్త వచ్చింది. ఈ మధ్య మేము యిక్కడే వున్నాము కానీ రోజూ వార్తలు వస్తూనే వున్నాయి ఆ ఫ్యాక్టరీవారు నాన్-జోన్ ఏరియానుంచి షుగర్ కేన్ తీసుకొని ఎగ్రిమెంటు వున్న రైతులను యిబ్బంది పెడుతున్నారు కనుక రైతులను యిబ్బంది పెట్టకుండా చూడాలని మా మనవి. చెక్‌పోస్టులు పెట్టించారు కాబట్టి నిర్దుష్టంగా అమలు జరిగేటట్లు చూడాలి. సక్రమమైన చర్యలు తీసుకొనేవారిని అక్కడనుంచి తరలించే పక్షంలో వారి యిష్టం వచ్చినట్లు చేస్తారు.

శ్రీ జె. చొక్కారావు :—జిల్లా కలెక్టరునుకూడా స్వయంగా చూడమన్నాము. చూస్తున్నారు. ఇప్పుడు ఆ రైతులకు నష్టం వుండదు

re : NON-PAYMENT OF BONUS TO THE 'KOLAGARS' OF THE ANAKAPALLI COOP. MARKETING SOCIETY, VISAKHAPATNAM DISTRICT.

11-20 a m

శ్రీ వి. పి. రమణ.—అధ్యక్ష, అనకాపల్లి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో పని చేస్తున్న వర్కమెన్—కొలవరులు అంటారు వారిని—బోనస్ చట్టం వర్తిస్తుందా లేదా అను విషయమై ట్రిబ్యునల్‌కు వెళ్లారు ట్రిబ్యునల్ వారికి బోనసు చట్టం వర్తిస్తుందని తీర్పు ఇచ్చారు. దానిపై మేనేజిమెంటు హైకోర్టుకో రిట్ వేసారు హైకోర్టువారు రిట్‌ను డిస్మిస్ చేసి బోనసు చట్టం వారికి వర్తిస్తుందని తీర్పు ఇచ్చారు ఐనప్పటికీ మేనేజిమెంటు 1969 నుంచి 1974 వరకు చెల్లించవలసిన మినిమం బోనసును ఈ నాటివరకు చెల్లించలేదు. యూనియను నుంచి నిన్ననే టెలిగ్రాం వచ్చింది వారినుంచి ఒక తీర్మానం కూడా వచ్చింది. 25వ తారీకు లోపల మాకు చెల్లించకపోతే మేము సమ్మె చేయవలసి వస్తుందని మేనేజిమెంటుకు నోటీసు ఇచ్చినప్పటికి మేనేజిమెంటు ఇంతవరకు వారికి బోనసు ఇవ్వడం లేదు. జనరల్ బాడీకి వెళ్లవలసింది కాని మరొక డిపార్టుమెంటుకు వెళ్లవలసింది కాని ఇందులో ఏపీ లేదు. లాభనష్టాలతో సంబంధం లేకుండా బోనసు చట్టం వర్తింపు చేసే వారికి మినిమం బోనసు ఇవ్వాలి. దీనిపై మంత్రి గారు ప్రకటనచేయాలని కోరుతున్నాను. అక్కడ బోర్డు లేదు. ప్రభుత్వం అపాయింట్ చేసిన పర్సన్ ఇన్ చార్జి ఉన్నారు. ఆయనే దీనికి బాధ్యులు ఆయన ఈ నాటికి వర్కర్లను గుమాస్తాలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ కోర్టులకు త్రిప్పడం జరుగుతోంది. కోర్టులతో గెలిచినప్పటికి వారికి న్యాయం కలిగించడం లేదు. ట్రాన్స్‌ఫర్స్ ఇస్తే కోర్టులలో తీర్పులు ఇచ్చి కొట్టివేయడం జరిగింది. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేస్తే ఇప్పటివరకు అమలు కాలేదు. ఈ విషయాలు మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

re Misappropriation of funds of Sri Venkateswara Co-oprative Marketing Society, Piduguralla.

శ్రీ బి సుబ్బారావు :—బోనసు గురించి ట్రబ్యునల్ ఇవ్వాలని చెప్పినప్పటికి అక్కడ మా సొసైటీ వారు హైకోర్టుకు వెళ్లారు హైకోర్టులో కూడా రిట్‌ను డిస్మిస్ చేసారు. 1967-68, 1968-69 లకు ఐదు వేల రూపాయిలు ఈ మధ్యనే ఇవ్వడం జరిగింది మిగిలిన సంవత్సరాలకు కూడా ఇవ్వాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తామని చెబుతున్నాను అక్కడ రామ్ అని మేనేజరు ఉన్నారు ఆయనను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పడం జరిగింది ట్రాన్స్‌ఫర్ చేసారు కూడా ఇంకా రిలీజ్ కాలేదని గౌరవ సభ్యులు చెప్పారు వెంటనే రిలీజ్ చేసేట్లు చేస్తాం

re Misappropriation of Funds of Sri Venkateswara Co-oporative Marketing Society, Piduguralla.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్ష, గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో శ్రీ వెంకటేశ్వర సహకార మార్కెటు సంఘంవారు చాలా డబ్బు దుర్వినియోగం చేసారు కెమికల్ ఫర్టిలైజర్లు డిస్ట్రిబ్యూషన్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క డైరక్షన్ ఫాలో కాకుండా వ్యవసాయశాఖవారు జారీచేసిన పర్మిట్లను కూడా ఖాతరు చేయకుండా వారికి వచ్చిన మొత్తం సరుకును బ్లాక్‌మార్కెటులో అమ్మి వేస్తారు ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం వారు బ్లాక్ లెవెలు కమిటీకి ఒక లిస్టు సబ్‌మిట్ చేయాలి సొసైటీ వారు డిస్ట్రిబ్యూట్ చేసిన మాన్యూర్స్ ఏ ఏ రైతులకు ఏ ఏ క్వాలిటీ ఎంతెంత క్వాంటిటీ సప్లయి చేయాలనే లిస్టు ఇవ్వాలి. బ్లాక్ లెవెలు కమిటీ అడిగితే వారు రిప్యూజ్ చేసారు. నీ తాలతో చెప్పుకో అన్నారు. ఈ రకంగా ఓపెన్‌గా ప్రభుత్వం ఇచ్చిన రూల్సు రిగ్యులేషన్సు వయలేట్ చేస్తూ న్యాయ సమ్మతంగా పొందవలసిన రైతాంగానికి ఆమోనియా దొరకకుండా అక్కడ అక్రమాలు జరిగాయి. కొంతడ కూడా దుర్వినియోగమైనది. ఇప్పుడు మరొక లిస్టును ప్రవేశ పెట్టవచ్చును. ఆ లిస్టు వాస్తవమైనదా, ఫిక్టిషన్ లిస్టా అన్నది ప్రభుత్వం పరిశీలన చేసి చూడవలసి ఉంది దీనిపై మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

The Minister for Co-operation, (Sri B. Subba Rao) -An enquiry was conducted by the Divisional Co-operative Officer, Narsaraopet into certain allegations against Sri Venkateswara Co-operative Marketing Society' Piduguralla The final audit of the Society has also been completed upto the year of 1973-74 No misappropriation of funds of the society has been revealed The enquiry also revealed that there was no sale of fertilisers in blackmarket. The Assistant Agricultural Officer has issued 191 permits and the society has honoured all the permits The Block Level Committee has not called for any lists from the Society. It is a fact that the godown of the society was leased out to Sri T. Prabhakara Reddy on an annual rent of Rs 600-for a period of 5 years with effect from 20-7-1973. The society received Rs. 800-

towards rent and the same was taken into the accounts of the society. No petitions were received from the villagers against the society except those put in by Sri M Nagi Reddy, the Hon'ble Member which were enquired into by the Divisional Cooperative Officer, Narsaraopet

(శ్రీ వంకా సత్యనారాయణ .—నాగిరెడ్డిగారు తప్ప ఎవరూ కంప్లయింట్ చేయలేదని చెలవిచ్చారు గోడౌన్ ప్రవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసారని మంత్రి గారి ప్రకటనలోనే ఉంది, అంటే మెన్యూర్స్ గోడౌన్సులోనికి రాకుండానే, ఆ గ్రామం రాకుండానే డిస్ట్రిబ్యూట్ ఐనట్లు అర్థమవుతోంది కదా. వారిచ్చిన లిస్టు ఫిక్టిషస్ లిస్టు అవునా కాదా మంత్రిగారు పరిశీలన చేస్తారా ?

(శ్రీ బి. సుబ్బారావు .—దీనికి సంబంధించిన రికార్డులు తెప్పించి ఇంక్వైరీ చేసాను. పర్మిట్లు జెన్యున్ అవునా కాదా విచారించాలి అంటున్నారు. దానిని కూడా ఇన్వెస్టిగేట్ చేయిస్తాను.

VOTING OF DEMANDS FOR GRANTS FOR 1975-76

[Demands · Labour and Employment and Relief and Rehabilitation]

Mr. Speaker :—I am now putting the Cut Motions to vote. The question is :

To reduce the allotment of Rs 2,76,49,000/ for Labour and Employement by Rs 100/-

For the failure of the Government in preventing closure of factories resulting in un-employment and in intervening effectively in cases of voilation of the provisions of Law in regard to the employees in the State.

To reduce the allotment of Rs 2,76,49,000/ for Labour and Employment by Rs. 100/-

For the failure to check corruption in the Employment Exchanges

To reduce the allotment of Rs 2,76,49,000/ for Labour and Employment by Rs. 100/-

Since the Governmeut have miserably failed to put all the retrenched seasonal workers into work at Kandrik Khanda Sari Sugar Mills, Chebrolu, West Gobavari District.

To reduce the allotment of Rs. 2,76,49,000/ for Labour and Employment by Rs 100/-

Since the Government have miserably failed to provide either employment or un-employment allowance to all un-employed.

To reduce the allotment of Rs 2,76,46,000 for Labour and Employment by Rs. 100/-

To deplore the failure of the Government to provide unemployment allowance.

The Cut Motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 2,76,49,000/ for Labour and Employment by Rs 100

రాష్ట్ర జనాభాలో 40 శాతంగా వున్న వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితుల మెరుగుదలకు పెరుగుతున్న ధరలకనుగుణ్యంగా వారి జీతాల పెంపుదల గురించి వేతన సంఘం నియమించని ప్రభుత్వ చర్యకు నిరసనగా.

Sri V Satyanarayana Pressed for division and the House then divided · Ayes 14, Noes 79, Neutrals Nil

The cut motions was negatived

Mr Speaker:—The question is·

"That the Government be granted a sum not exceeding Rs 2,76,49,000-under Demand No XXV—Labour and Employment"

"That the Government be granted a sum not exceedin Rs. 1,12,68,000 under Demand No. XXXI-Relief and Rehabilitation"

The motions were adopted and demands granted.

Demands (Public Works, Road Development and Minor Port Development).

Sri Ch Venkata Rao:—Sir, on the recommendation of the Governor, I beg to move.

"That the Government be granted a sum not exceedin Rs. 5,3341,000-under Demand No XVI- Public Works."

"That the Government be granted a sum t exceeding Rs 24,47,79,000-under Demand No. XLVIII- Road De lopment."

Mr. Speaker —Motion moved

Sri D. Munuswamy·—Sir, on the recommendation of the Governor, I beg to move.

"That the Government be granted a sum not exceedin Rs. 67,20,300 under Demand to No.XLVII- Minor Port Development."*

Mr Speaker —Motion moved Now the Members may move cut motions.

Sri V Srikrishna:— Sir, I beg to move·

*See Appendices for the explanatory Notes on Demands furnished to the House by the Ministers.

To reduce the allotment of Rs 5,33,41,000 for Public Works by Rs 100/-

For not taking over by the Highways (State) the bit from Pedavadlapudi to Pedapalem in the Mangalagiri-Tenali road inspite of the representations made by the Panchayats in the area

Mr Speaker — Motion moved

Sri V Srikrishna — Sir, I beg to move.

To reduce the allotment of Rs 5,33,41,000 for Public Works by Rs 100/-

పోచంపాడు ప్రాజెక్టు సత్వర నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి ని సనగా

Mr. Speaker:— Motion moved

Sri Vanka Satyanarayana :—Sir, I beg to move

To reduce the allotment of Rs 5,33,41,000 for Public Works by Rs 100/-

1963 లో ప్రారంభించిన శ్రీశైలం ప్రాజక్టు 11 సంవత్సరాలైన పూర్తి చేయుటకు అవసరమైన నిధులు కేటాయించని ప్రభుత్వ చర్యకు నిరసనగా

Mr Speaker .—Motion moved

Sri Md Rajab Ali:—Sir I beg to move.

To reduce the allotment of Rs. 5,33,41,000 for Public Works by Rs 100/-

ఆయిదవ పంచవర్ష ప్రణాళికలో దేవరకొండ తాలూకా మైనంవల్లపొగు పై బ్రిడ్జి నిర్మాణం చేస్తానప్పటికి 1975-76 బడ్జెట్‌లో బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించని ప్రభుత్వ చర్యకు నిరసనగా

Mr. Speaker —Motion moved.

Sri B Ramasarma :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,33,41,000 for Public Works by Rs. 100/-

సామాన్య ప్రజల రాజకీయకల దృష్ట్యా రైళ్ళను విస్తృతముగా వేయించి సరియైన సమయాల్లో నడిపించుటకు శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ విధానానికి నిరసనగా

Mr Speaker —Motion moved.

DEMAND NO XLVII—MINOR PORT DEVELOPMENT
Rs 67,20,300

Sri P Sanyasi Rao:—Sir, I beg to move ;

To reduce the allotment of Rs 67,20,300 for Minor Port Development by Rs. 100/

భీమునిపట్నం మైనర్ హార్బరును అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్య తీసుకోనందున

Mr Speaker —motion moved.

DEMAND No. XLVIII-ROAD DEVELOPMENT Rs. 24,47,79,000
157 Sri P. Sanyasi Rao —Sir, I beg to move:

To reduce the allotment of Rs 24,47,79,000 for Road Development by Rs. 100

పెందుర్తి పంచాయతీ సమితిలో యున్న సహదాతులు దేవాడ, అప్పికొండ, కణితి, దిబ్బపాలెం, యెరాడ, కొమ్మాది, బక్కనిపాలెం రహదారులను బాగుచేయుటకు తగువిధంగా మొత్తాలను కాంట్రాక్టు చేయనందున

Mr. Speaker—Motion moved

(శ్రీ చీకటి పరశురాంనాయుడు (పార్వతీపురం) :—అధ్యక్షా, పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డివిజన్ మీద మొత్తం 30 కోట్లరూపాయలు ఉంది. అందులో సుమారు తొమ్మిదిన్నర కోట్ల రూపాయలు మెయింటెనెన్సుకు పోతే ఒరిజినల్ రోడ్డు వర్క్స్‌కి రెండు కోట్ల రూపాయలు, ఒరిజినల్ బిల్డింగ్ వర్క్స్‌కి కోటి నలభై లక్షల రూపాయలు ఉంటే ఒరిజినల్ వర్క్స్‌కి యిది చాలా తక్కువ అని నేను మొట్టమొదట చెప్పక తప్పదు. ఉన్న డబ్బు అంతా మెయింటెనెన్సుకి పోతే ఒరిజినల్ వర్క్స్‌కి ప్రజలంతా కోరుకునే ఒరిజినల్ వర్క్స్‌కి ఏమి డబ్బు మిగులుతుంది? మెయింటెనెన్సు వర్క్ బాగానే ఉంటుంది నిజమే మెయింటెనెన్సు మన రాష్ట్రంలో సరిగా లేదని చాలాకాలంనుంచి ప్రఖ్యాతి ఉంది. అనుభవజ్ఞులు మదరాసులో ఉండే రోడ్సు మెయింటెనెన్సు చాలా బాగుంటుందని అక్కడనుంచి కారులో వస్తే వెంటనే భేదం కనబడుతూ ఉంటుందని సంజీవరెడ్డిగారు చెప్పారు. పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రిగా ఉంటూ కూడా ఒప్పుకున్నటువంటిది. మదరాసునుంచి ఆంధ్రలోకి వచ్చేసరికి ఒకసారి పడుకుని ఉన్నా సరే భేదం తెలిసిపోతుంది అందుచేత మెయింటెనెన్సుకి అక్కరలేదనను ఇంకా బాగా కావాలి. నేనే ఒకసారి పార్వతీపురంనుంచి కారులో కూర్చుని వస్తుంటే విజయవాడవరకు వచ్చేసరికి అక్కడ పడుకుంటేనేగాని రాగల శక్తి లేకపోయింది అందుచేత మెయింటెనెన్సు కావాలి ఒరిజినల్ వర్క్స్‌కి ఎక్కువగా డబ్బు కావాలి బిల్డింగ్సు వైపు ఎక్కువగా ప్రస్తుతం అక్కరలేదని మనవిచేస్తున్నాను బిల్డింగ్సు కంటె రోడ్సుకి ఎక్కువగా కావాలి బిల్డింగ్సు విషయం నాకు తెలుసును. అసిస్టెంటు ఇంజనీరు క్వార్టర్సుకి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి భవనాలకు ఉపయోగించవలసిన పని నాకు అర్థంకాలేదు మా ఊరిలో యిద్దరు అసిస్టెంటు ఇంజనీర్సుకు బిల్డింగ్సు కట్టారు. మంత్రులకు ఉండే బిల్డింగుల స్థాయిలో అవి ఉన్నవి. ఇక్కడ మనం శ్రమపడి ప్రజల డబ్బును బడ్జెటు పాస్ చేస్తాం. పాసయిన తరువాత జిల్లాలకు 11-30 a. m.

యాలొకేషను అయేసరికి వారి చిత్తానుసారం వినియోగిస్తున్నారు. దానిమీద క్లోజ్ చెక్ అవసరం ఒక అసిస్టెంటు ఇంజనీరు ఉండడానికి సుమారు నాలుగైదు లక్షల విలువచేసే విద్దింగు కడితే దానిని దుబారా అనడానికి ఏమాత్రం సంశయం లేదు. దానిని మంత్రిగారు తప్పనిసరిగా ఆలోచించి చెక్ చేస్తారని నమ్ముతున్నాను. నోట్ చదివితే ఒక విషయం మొట్టమొదట స్ట్రయికింగుగా కనిపిస్తున్నది. The Government are keenly to the importance of roads, not only as the lifeline of trade and commerce but also as an essential infrastructure for devolopment, especially, of backward areas. An apparent view could be taken that the road construction and maintenance are not directly producetive activities. ప్రొడక్టివ్ యాక్టివిటీ రోడ్సు ఏమీ కావని చెప్పడం చాలా చిత్రమైనది కాదా? ఇది ఎక్కడో ఢిల్లీలో పుట్టింది. ఇంత తప్పుడుమాట మేధావులు ప్లానింగు కమిషనులో ఉన్నటువంటివారు ఏ విధముగా తప్పుడు సిద్ధాంతాన్ని చేశారో నాకు అర్థంకాని విషయం మహా మేధావులు మహా పొరపాట్లు చేస్తారు గాంధీగారు I have committed Himalayan blunders అన్నారు. మహా మేధావులు సామాన్య విషయాలలో చాలా పెద్ద తప్పులు చేస్తారు. రోడ్స్ వేయడం అనేది అన్ ప్రొడక్టివ్ స్కీమ్స్ అని తక్కువ నిధులను యివ్వడానికి నిర్ణయం చేసుకోవడం అంత ఘోర పొరపాటు మరెక్కడా లేదు. అంత పొరపాటు ఎలా సహించారని ప్రశ్నిస్తున్నాను. అదే విధముగా చీఫ్ మినిస్టరుగారు అసెంబ్లీలోనే చెప్పారు. శ్రీనివాసుల్ రెడ్డిగారు వేసిన ప్రశ్నకు జవాబుగా ఫయర్ స్టేషన్సు అన్ ప్రొడక్టివ్ కాబట్టి ఫైర్ యింజన్సు ఎన్ని బ్రేక్ డౌన్ లో ఉన్నాసరే వాటిని రిపేయిర్ చేయడానికి యిక్కడు డబ్బు యివ్వడానికి వీలులేదని ప్లానింగు కమిషను చెప్పినారని ఆటంకపరుస్తున్నారని చెప్పారు. ఇది చాలా విద్దూరమైన విషయం. ఇంతకంటె తెలివితక్కువ మరొకటి ఉండదు ఇది ప్లానింగు కమిషనులో ఎలా ప్రవేశించిందో ఆశ్చర్యంగా ఉంది. ప్రొడ్యూసుచేసే గుడ్సు కాలిపోతుంటే ఆర్పడానికి వినియోగపడే ఫైర్ ఇంజన్సును రిపేరు చేయడానికి డబ్బు యివ్వము అంటే అంతకంటె తప్పుడు ఏని మరొకటి లేదు. రోడ్స్‌ను అన్-ప్రొడక్టివ్ స్కీమ్సు అని కేటగరైజేషను చేయడం అనేది The classification and categorisation of unproductive schemes unproducutive projects is an outrageous extreme blunder ఉదాహరణకు ఏ ఒక్క ప్రాజెక్టు వ్యవహారం వేగంగా జరగాలంటే వలప్రదముగా జరగాలంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టు వేసినకాలం వారికి అక్కడికి వెళ్లడానికి రోడ్డు వేయనిదే ఏ విధముగా ఆ ప్రాజెక్టు వలప్రదం చేయగలుగుతాం అదే విధముగా శ్రీశైలం ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టు కార్యక్రమం పడవాలంటే దానిలోని ప్రొడక్టివ్ కార్యక్రమాలలో రోడ్డుకూడా ఒక భాగంకదా, అది యింటిగ్రల్ పార్ పార్ట్ ఆండ్ పార్సిల్ ఆఫ్ ది ప్రొడక్టివ్ స్కీము. దానిని ప్రొడక్టివ్ ప్రోగ్రాము కాదనడం తప్పుడు మాట.

మైనింగ్ కార్పొరేషను వుంది. ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంటు వుంది. ఏది జరగాలన్నా, ఏది చేయాలన్నా ముందు రోడ్ వేయాలి ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్‌కు అందించాలి వ్యవసాయ దినుసులకు మంచి ధర రావాలంటే రోడ్ 11-40 a.m. సౌకర్యము వుండాలి. పార్వతీపురంలో బస్తా 80 రూ.లు వుంటే తాళ్లమాడిలో బస్తా 70 రూ లు వుంది. అక్కడ ఎవ్వరూ కొనరు. ఆ రెండు గ్రామాలకు దూరము 6 మైళ్లే కాని 10 రూ.లు తేడావుంది మైనింగ్ ఆపరేషను జరగటానికి ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంటు చక్కగా నెరవేరడానికి రోడ్ డెవలప్‌మెంటు చాలా అవసరం ప్లానింగు కమీషనుతో చెప్పి అవసరమైన నిధులను సంపాదించడానికి కృషి చేయాలి. బ్రిడ్జిలపైన టోల్ వేస్తామని, దానికి లెజిస్లేషను తీసుకువస్తామని అన్నారు 10 లక్షల రూపాయలపైన విలువగల బ్రిడ్జెస్‌పైన గల ట్రాఫిక్ కి టోల్ వేస్తామని అన్నారు. డబ్బు కావాలి అభివృద్ధి కావాలి. రోడ్స్ ఎక్కువగా వేసుకోవాలి టోల్ వేస్తామన్నప్పుడు పూర్తిగా వ్యతిరేకించేదానికి అవకాశము లేదు కాని సైకిల్స్, వ్యవసాయ దారుల బండ్లపైన. ట్రాక్టర్ల మీద కామన్ మాన్‌కి సంబంధించిన ట్రాన్సపోర్టుకు సంబంధించిన వాటిపైన ఎటువంటి టోల్ వేయకూడదు అని మనవిచేస్తున్నాను లేకపోతే పేదవారిని బాధపెట్టిన వారమవుతాము. కష్టపెట్టి అభివృద్ధి జరపడము మంచిది కాదు. వ్యాపార సంబంధమైన వెహికిల్స్ లారీలు, బస్‌లు, కార్లుపైన టోల్ వేసి వసూలు చేయవచ్చును. చిన్న చిన్న ఏరులు అక్కడక్కడ వున్నాయి. ఏరు 100 మైళ్ల పొడవు వుంటే ఎక్కడో ఒక బ్రిడ్జి వుంటుంది. అది ఒకటి ట్రాఫిక్‌కి చాలదు. నాగావళి దాటడానికి ఎట్టి సౌకర్యము లేదు. నారాయణపేట దగ్గర బ్రిడ్జి వుంది. దానిని బాగు చేస్తామని అన్నారు. నదిని దాటిపోవడానికి వీలుగా ప్రతి 15 మైళ్ళ దూరములోను ఒక బ్రిడ్జి వుండాలనేది ఒక పాలసీగా పెట్టుకోవాలి. బ్రిడ్జెస్ వేయడము ఒక ప్రోగ్రాంగా తీసుకొని తక్షణమే చేయడానికి డబ్బు లేకపోవచ్చు కాని ఒక ప్లాన్ను ప్రోగ్రామ్‌ని వేసుకొని చేయవలసినదని మనవిచేస్తున్నాను, 6 పాయింట్ ఫార్ములా క్రింద మనకు కేంద్రము నుంచి 90 కోట్లు వస్తుంది ఈ 90 కోట్లలో 18 కోట్ల చొప్పున వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఇస్తామంటున్నారు రోడ్స్ అన్‌ప్రొడక్టివ్ స్కీము అని దానికి ఏమీ యివ్వడానికి వీలులేదనే అంశ చేశారు అవి విన్నాను. అది తప్పుడు మాట. 6 పాయింట్ ఫార్ములా ఫండ్స్ రోడ్స్ అభివృద్ధికి కూడ ఖర్చు చేయాలి. సంవత్సరానికి కోటి రూపాయలైనా కావాలి. కోటి రూ.లు సంపాదించడానికి ప్రభుత్వము నిండైన ప్రయత్నము చేసి వెనుకపడ్డ ఏరియాలలో రోడ్ల డెవలప్‌మెంటుకి శ్రద్ధవహించినదిగా కోరుతున్నాను. నేషనల్ హైవేస్ మన రాష్ట్రములో 2857 కి.మీ. వుంది. 21,860 కి.మీ. స్టేట్ రోడ్స్ వున్నాయని చెప్పారు. అయినప్పటికి చాలా తక్కువ. మద్రాసు కలకత్తా హైవేస్ రోడ్ వుంది ఇక్కడనుంచి విశాఖపట్టణము వెళ్లాలి అంటే వయా విజయవాడ వెళ్ళవలసి వుంటుంది, దానివల్ల ఎక్కువ దూరము అవుతుంది. అట్లా వయా విజయవాడ వెళ్లనక్కరలేకుండా హైదరాబాదు నుంచి విశాఖపట్టణానికి దగ్గర రూటును ఏర్పాటు చేయవలసిన అవసరము వుంది. ప్రతి జిల్లా కేంద్రము నుంచి కేపిటల్‌ని కనెక్టుచేసే రోడ్ అవసరము. షుగర్ ఫ్యాక్టరీ జోన్ ఏరియాలో 5087 కి.మీ. పొడవుగల రోడ్ వుంది. దీనిలో 2474 కి.మీ. జిల్లా పరిషత్తులక్రింద 2568 కి.మీ గవర్నమెంటుక్రింద ఉన్నది. షుగర్ కేన్ వెనైటీలను బట్టి సమూలుచేసిన డబ్బు. ప్రత్యేకముగా రైతు పండించిన చేతుపైన మీద సెస్

దీనిని జనరల్ ఫండ్‌లో కలపడము తప్పు. అసలు కలపవలసిన పని ఏమి వుంది ? అనేకరకాలైన పన్నులు వేస్తున్నారు. చెరుకు పండించే ఏరియా డెవలప్‌మెంటు కోసము ఏర్పాటు చేసినది యిది కనీసము 60 శాతమై ఈ సెస్ నుంచి రోడ్ డెవలప్‌మెంటుకి కేటాయింపు కావాలని కోరుతున్నాను దాంలో 30% పి డబ్ల్యు.డి చేతుల్లోను, 20 శాతము జిల్లా పరిషత్తుల చేతుల్లోను వుంచడము అవసరము జిల్లా పరిషత్తు ఏనాడో మాస్టర్ ప్లాన్ వేశాము అన్నారు మా జిల్లాలో వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడుగారు జిల్లా పరిషత్తు చైర్మన్‌గా వున్నప్పుడు మా జిల్లాకు మాస్టర్ ప్లాన్ వేశారట. అది ఫైనల్ డాక్యుమెంటు. ఈ నాడు చేసే సూచనలకు వేరే మార్గము లేదని చెబుతున్నారు దానిని రివైజ్ చేయడానికి అవకాశము యిచ్చేటట్లు వుండాలి. మాస్టర్ ప్లాన్ అప్ టు డేట్‌గా తయారుచేసే పద్ధతిగా వుండాలి సిమెంట్ రోడ్ల నిర్మాణము పైన ఇండియా గవర్నమెంట్ నిషేధము విధించినది కాబి రోడ్లు వేస్తున్నారు. 1934 లో సీతానగరం బ్రిడ్జిపైన వేసిన సిమెంటు రోడ్డు చక్కగా వుంది. డబ్బు లేదు, తారు రోడ్ వేస్తున్నామని అనడం కన్న సిమెంట్ ప్రొడక్షన్‌ని ఎక్కువ చేసి సిమెంట్ రోడ్లను వేయడము ఎక్కువ కాలము మన్నడానికి అవకాశము వుంటుంది. అందువల్ల ఆ దిశగా ప్రయత్నమును ప్రభుత్వము చేపట్టాలని మనవి

11-50 a.m. చేస్తున్నాను. ఇంటర్ స్టేటు రోడ్సు ఉన్నవి అవేమో ఆక్రమించి చేయబడుతున్నవి మేము బోర్డర్సు వారము, పార్వతీపురం, పాలకొండ, పాలపట్నం ప్రజలము ఒరిస్సా బోర్డరు వారము ఆ బోర్డరు రోడ్సు బాగాలేవు. ఉదాహరణకు నారాయణ పట్నం రోడు పార్వతీపురం నుండి వుంది 4 లక్షలు ఎస్టిమేటు వేశారు 4 ఏళ్లు అయింది, డబ్బు మాత్రం యివ్వడం లేదు, పని జరగడం లేదు ఆ విధంగా అనేకం వుండి పోయినవి. ముఖ్యంగా ప్రక్కవారు చూస్తారు, యింటిలా తిండి లేకపోయినా కష్టం లేదు, కాని ప్రక్కవాడు తిండి లేదని చూచేసరికి పౌరుషం వస్తుంది, మన రోడ్సు బాగా లేవని ప్రక్క స్టేటువారు అనుకుంటే ఎట్లా వుంటుంది ? వారి రోడ్సు బాగా వుంటాయి, వాటికి ప్రాముఖ్యం యిచ్చి యింటర్ స్టేటు రోడ్సు తప్పని సరిగా బాగు చేయించాలి. ఎలక్ట్రిసిటి మంత్రిగారు ఏ ఏ నియోజక వర్గములో ఎలక్ట్రిసిటి ఏ ఏ గ్రామాలకు వుంది ఏమిటి అనే వివరాలతో ప్లాను వేసి యిచ్చారు. అదే విధంగా ప్రతి నియోజక వర్గములో జిల్లా రోడ్సు ఎంతవరకు వున్నవి, స్టేటు రోడ్సు ఎంత వరకు వున్నవి, నేషనల్ హైవేస్ ఎంతవరకు వున్నవి అనే విషయం మాకు తెలిపితే మేము యిది చేయండి అని ఎవరినైనా అడగడానికి చెప్పడానికి వీలుంటుంది. అలా చేయాలని చెబుతున్నాను. బొబ్బిలి రైల్వే ఓవరు బ్రిడ్జెస్ వున్నవి. రైల్వే ఓవరు బ్రిడ్జెస్ వండు ఎక్యుములేట్ అయింది, సెంట్రల్ గవర్నమెంటుతో నెగోషియేట్ చేయాలి, వారు యివ్వవలసింది పుచ్చుకోవాలి, రైల్వే ఓవరు బ్రిడ్జెస్ అత్యవసరం. ట్రాఫిక్ ఎక్కువ అయిపోయింది, ఆముదాల వలస వుంది, డిస్ట్రిక్ట్ కనక్టింగ్ సెంటరు, దాని మీద నుండే అన్ని బస్సులు పోతాయి, ఆక్కడ ఓవరు బ్రిడ్జిలేదు. పార్వతీపురం డివిజనల్ సెంటరు, ట్రాఫిక్ కంజస్ట్ అయిపోయి వందల బస్సులు ఆగిపోతున్నవి. అందుకని ఓవరు బ్రిడ్జెస్‌కు ప్రాధాన్యం యిచ్చి తొందరగా చేయాలని కోరుతున్నాను. పోతే ఎక్విప్‌మెంట్ కొనడానికి కంట్రాక్టర్సుకు 80 లక్షలు లోన్సు యిచ్చామని యిందులో వుంది, వారికి లోన్సు ఎందుకు యివ్వాలి ? మనము కొని

రెంటు మీద యిచ్చే పరిస్థితి వుండాలి. అలా వారికి లోన్సు యివ్వడం మంచి పాలసీ కాదు. అది సరిదిద్దాలి. పోతే మైనరు పోర్టు గురించి చెప్పాలి. ఎంత సేపు విశాఖపట్నం మేజరు పోర్టు గురించి కాన్సెంట్రేట్ చేస్తున్నారు. భీముని పట్నం, కళింగ పట్నం పోర్టు వున్నవి, ఒకప్పుడు భారత దేశము పరాయి దేశాలతో —తూర్పు దేశాలతో —వ్యాపారం చేయడానికి పనికి వచ్చి వాణిజ్యాన్ని పెంపు చేసిన నావల్ యింపార్టెన్స్ వుండడానికి కారణము అయిన ఆ పోర్టు నెగ్లెక్టు అయిపోయినవి భీమునిపట్నముకు వేసవికాలములో బస్సులు వేస్తే బెంగుళూరు మాదిరిగా సౌకర్యం వుంటుంది, దానిని డెవలప్ చేయాలని కోరుతూ రీహాబిలిటేషన్ ఇంకాయితర సబ్జెక్టును స్నేహితులకు వదలిపెడుతున్నాను, యీ అవకాశం యిచ్చి నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

శ్రీ జె నరసింగరావు - అధ్యక్షమహాశయా రోడ్సు డిమాండు చాలా ముఖ్యమైనదిగా భావిస్తున్నాను రోడ్సు అన్ ప్రొడక్టివ్ అనే అభిప్రాయం ప్లానింగు కమీషనులో వుందో మన ప్రభుత్వం కూడా అదే ఆలోచనలో వుందో నాకు అర్థం కావడం లేదు ఏ ప్రాజక్టు కట్టాలన్నా రోడ్సు లేనిదే లారీలు పోవు, కన్వేయన్స్ వుండదు, ఏ డెవలప్ మెంటు వర్కు జరుగాలి అన్నా రోడ్సు అవసరం కాబట్టి ఆన్ ప్రొడక్టివ్ అని అది ఏ విధ గా కాయన్ చేయబడిందో అర్థం గాకుండా వుంది ఆ సిద్ధాంతములో మార్పు రానిదే ఎన్ని చెప్పినా లాభం లేదు, బడ్జెటులో యీ సంవత్స రానికి రెండు కోట్లు రోడ్సు కొఱకు పెట్టామన్నారు అది ఏ విధంగా సరిపోతుందో నాకు అర్థం కాపడం లేదు ఇతర డిమాండ్సుకు కోట్లకొలది పెట్టినప్పుడు ప్రొడక్టివ్ పర్పస్ అంటారు. ఏదైనా ప్రొడ్యూస్ చేసినా రోడ్సు లేనిదే మార్కెటు వుండదు సరైన ధర రాదు. ప్రొడ్యూస్ చేసే వారికి నష్టం వస్తుంది సరిగు సరుకు మార్కెటుకు పోవాలంటే రోడ్సు అవసరం రెండు కోట్లు ఏ మాత్రం సరిపోదు. నిష్పత్తి సరిగా లేదని మనవిచేస్తున్నాను ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచినప్పుడు మన రాష్ట్రం యీ విషయములో వెనుకబడి వుంది, ప్లానింగు కమీషను అభిప్రాయం మన విషయ ములో మార్చాలి, ఒక్కొక్క రాష్ట్రానికి ఒక సిద్ధాంతము వుందా లేకపోతే మన ఎప్రోచ్‌లో లోపం వుందా అనేది ఆలోచించాలి. మన రోడ్సు ఏ విధంగా వున్నాయిః స్టేటు రోడ్సు చాలా తక్కువ, స్టేటు రోడ్సు లేకపోతే నేషనల్ లాస్ అవుతుంది, పెట్రోల్ ఎంతో ఖర్చు అవుతుంది, కాబట్టి రోడ్సు వేసేప్పుడు కాంపేన్సేషన్ యిచ్చి అయినా స్టేటు రోడ్సు వేయాలి. పంచాయతి రోడ్సు తీసుకొని పీపుల్ పార్టిసిపేషన్ అన్నారు, పంచాయతి రాజ్ తీసుకున్నవి జిగ్‌జాగ్‌గా వుంటున్నవి, ఎంతో డబ్బు ఖర్చు అవుతున్నది, నేషనల్ వేస్టు అవుతున్నది. పంచాయతి రోడ్సు ఎక్కడినుండి ఎక్కడి వరకు వుండాలి పి డబ్ల్యు డి. రోడ్సు ఎక్కడి నుండి ఎక్కడికి వుండాలి అనేది నిర్ధారణ చేయకపోతే కష్టం ఒక డిస్ట్రిక్టు నుండి యింకొక డిస్ట్రిక్టుకు కనెక్టు అయ్యే పంచాయతి రాజ్ రోడ్సు నట్ స్టాండర్డుగా వుంటున్నాయి, ఆ రోడ్సు మీద పోతుంటే తెలుస్తుంది, ఆ రోడ్సుకు పి. డబ్ల్యు. డి. రోడ్సుకు వున్న తేడా. పంచాయతి రాజ్ వారి వద్ద డబ్బు లేనప్పుడు బ్రిడ్జెస్ కట్టడానికి అవకాశం లేనప్పుడు కేవలంరోడ్సు వేస్తే వృధా అయిపోతాయి. రోడ్సు వేస్తే బ్రిడ్జెస్ తప్పకుండా కట్టాలి. బ్రిడ్జెస్ కట్టేప్పుడు కూడా దూరదృష్టి

వుండాలి. మొదట రివర్సుమీద చిన్న చిన్న కాజ్‌వేస్ కడితే తరువాత పెద్ద బ్రిడ్జెస్ కట్టవలసిన అవసరం ఏర్పడింది. ఇప్పుడు పది లక్షలు ఖర్చుపెట్టి తరువాత 40, 50 లక్షలు ఖర్చు పెట్టవలసిన అవసరం ఎచ్చి వేస్టు అయ్యేదానికి అవకాశం వుంటున్నది అందుకని మొదటనే ఆలోచించి ఏ బ్రిడ్జి ఎంత అవసరముంటుందనేది చూచి కట్టాలి. ఇక మొదట చిన్న రోడ్డు వేసి తరువాత వెడల్పు చేస్తున్నారు, దూరదృష్టి లేకుండా వేయడం వల్ల యిలా జరుగుతున్నది జనాభా పెరుగుతున్నది వెహికిలర్ ట్రాఫిక్ పెరుగుతున్నది. దూరదృష్టితో వేస్తే బాగుంటుంది రోడ్డు వేసిన తరువాత వాటి మేంటెనెన్స్ గురించి మరచిపోతున్నాము. దానివల్ల పెట్టిన డబ్బు వృధా అయిపోతున్నది. వెహికల్స్ నడపడం కష్టం అవుతున్నది రోడు వేయడం ఎంత అవసరమో దానిని మేంటెన్ చేయడం అంతకంటే ఆవసరం. ఈ యాస్పెక్టు పైన తగినంత శ్రద్ధ చూపించడంలేదనే అనుమానం వుంది ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఆరు సూత్రాల పథకము క్రింద పీటి గురించి అన్ ప్రొడక్టివ్ అని డబ్బు రాలేదు, మన ప్రయత్న లోపమా ? లేకపోతే వలానా దాని మీదనే ఖర్చు పెట్టాలని శాసించారా ? ఆరు సూత్రముల పథకము క్రింది డబ్బు తీసుకురాకపోతే ఏ విధంగా అభివృద్ధి జరుగుతుంది ? కేవలం వుత్పత్తి చేయడమే ప్రొడక్టివ్ పర్పస్ అనుకుంటే లాభం లేదు, రోడ్డు కావాలి. పోతే జిల్లా పరిషత్తు కొన్ని రోడ్డు చేపట్టింది, బ్రిడ్జెస్ కట్టాలంటే డబ్బులేదు, పి డబ్ల్యు డి వారిని తీసుకోమంటే తీసుకోరు. ఎవరు కట్టాలి ? అటువంటి చిక్కులు లేకుండా మొదటనే ఏ రోడ్డు పి డబ్ల్యు డి ఏ రోడ్డు జిల్లా పరిషత్తు, చేకప్ చేయాలనేది నిర్ణయం చేస్తే బాగుంటుంది సిరిసిల్లా టు సిద్ధిపేట రోడ్ వుంది, యిట్ యీజ్ ఎ కనక్టింగ్ రోడ్ బిట్వీన్ టు రోడ్స్ ఆఫ్ టు డిఫరెంటు డిస్ట్రిక్టు. ఒక డిస్ట్రిక్టు వారికి యింటరెస్టు వుండి మరొక డిస్ట్రిక్టు వారికి యింటరెస్టు లేనప్పుడు సగము రోడ్ వరకు బాగా వుంది సగం బాగా లేదు, దానిమీద బ్రిడ్జి కట్టాలి, ముఖ్యమంత్రిగారికి చెప్పాను మంత్రిగారికి చెప్పాను సి. ఇ. గారితో మాట్లాడి తప్పకుండా వేస్తామని చెప్పారు, అలాంటి పరిస్థితి రాకుండా మొదటనే జాగ్రత్త పడాలని చెబుతున్నాను. కోరుట్ల టు వేములవాడ రోడు వుంది.

12-00 noon కోరుట్ల నుంచి వేములవాడ రోడ్డు తీసుకోవాలి అది నేషనల్ హైవె కాదు. ఆ రోడ్డు తీసుకుంటె పిటికి దగ్గర అవుతుంది. మార్కటు సౌకర్యాలు బాగుంటాయని ఆ రోడ్డు తప్పకుండా చేకప్ చేయాలని వీలయిన బ్రిడ్జి కట్టాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. మంగతాయారమ్మ (కైకలూరు) :— అధ్యక్ష, పి.డబ్ల్యు.డి. డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచాను. మంత్రి శ్రీ వెంకట్రావుగారు సమర్పించిన స్టేట్‌మెంటు మొదటి పేజిలో మా కైకలూరు ఏలూరు రోడ్డులోని పెదయెర్లగాడి వంతెన పటం అచ్చువేయించారు క్రిందటి నెలలోనే కొల్లేటిలోని యీ వంతెనను మన ముఖ్యమంత్రిగారు ఓపెన్ చేశారు. ఆ రోజు మా ప్రజలకు గొప్ప పండుగ రోజు అవి కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలను కలిపె వంతెనలు, తరతరాల నుంచి వెనుకబడిపోయిన కొల్లేటి ప్రాంతములోని గొప్ప వంతెనలు, శ్రీ సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి యీనాటి వరకూ ఎందరో నాయకులు కృషి చేయగా ఏర్పడిన వంతెనలు ఎందరో ప్రజలు మన

జీవితంలో చూడలేమని అనుకున్న వంతెనలు. అట్టి వంతెనలను ఓపెన్ చేసిన మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గారికి యీ శాఖ మంత్రి శ్రీ వెంకట్రావుగారికి ఇతర నాయకులకు మా ప్రాంత ప్రజలు ఆ రోజున ఘనమయిన స్వాగతం చెప్పి వారికి కృతజ్ఞతలను చెప్పుకున్నారు.

యీ వంతెనల మూలంగా కైకలూరు – ఏలూరు మధ్య దూరము 50 మైళ్ళ నుంచి 13 మైళ్ళకు తగ్గిపోయింది పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా మందికి వారి ముఖ్య పట్టణమయిన ఏలూరు వెళ్ళాలంటే మా కైకలూరు మీదుగా వెళ్లుట చాలా దగ్గర దారి అయింది ఆప్పుడే వందలాది కారులు బస్సులు లారీలు మా కైకలూరు గ్రామంలోని మెయిన్ రోడ్డుమీద ప్రయాణం చేస్తున్నాయి యీ రోడ్డు చాలా ఇరుకయిన రోడ్డు బళారుగుండా పోయే రోడ్డు అన్ని పాఠశాలలు, కాలేజీలు యీ రోడ్డుమీదనే ఉన్నాయి మంగళవారం సంత రోజున యీ రోడ్డుపయిన జనం విజయవాడలోని బిసెంటు రోడ్డుపయిన ఉన్న జనంమాదిరిగా ఉంటారు కైకలూరు ప్రక్కగా ఒక బై పాస్ రోడ్డు వేయవలసిన అవసరం గురించి ఇదివరకే మంత్రిగారికి చెప్పి ఉన్నాము. ప్రమాదాలు నివారించడానికి ఇంతకంటే వేరే మార్గం లేదు. కార్యదక్షులయిన మంత్రిగారిని యీ కైకలూరు బైపాస్ రోడ్డు వెంటనే వేయించి వలసిందిగా తమద్వారా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి భానుతిలకం (క్రొత్తపేట) :—అధ్యక్ష, పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన పబ్లిక్ వర్క్స్, రోడ్డు డెవలప్‌మెంటు డిమాండులను బలపరుస్తూ ప్రభుత్వముకు కొన్ని సూచనలు చేస్తున్నాను రోడ్సు ప్రాముఖ్యం గురించి ప్రభుత్వానికి బాగా తెలుసు. మన రాష్ట్రంలో వర్తక వాణిజ్యం బాగా అభివృద్ధి కావాలంటే రోడ్సు అభివృద్ధి ఎంతయినా అవసరం. కాని ప్రభుత్వ ఆర్థిక లోపం వలన కొన్ని ప్రాంతాలు ఈ రోడ్సు సౌకర్యం విషయంలో బాగా వెనుకబడి ఉన్నాయి కాబట్టి ఈ రోడ్సుకు హెచ్చు డబ్బు కేటాయించవలసిన అవసరం వుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. టబ్బు లోపం వలన కాంట్రాక్టర్సు బాగా నష్టపడుతున్నారు. కంట్రాక్టర్సుకు సకాలంలో పేమెంట్సు జరగడంలేదు. కాబట్టి ఒక కాంట్రాక్టరు ఒక పని చేయాలంటే మూడు సంవత్సరములు తీసుకుంటున్నారు. గ్రాంటు లేకపోతే పెండర్సు పిలవరాదు. పెండర్సు పిలిచినప్పుడు పనులకు గ్రాంట్స్ అలాట్ చేసి సకాలంలో పేమెంటుచేయాలి. మా తాలూకాలో సూర్యనారాయణ రెడ్డి అనే కాంట్రాక్టరుకు 1 లక్ష 50 వేల రూ లు పేమెంటు చేయలేదు ఆయనకు పేచేయడానికి గ్రాంటు లేదు. ఆయన పని పూర్తి చేయలేక పోయినారు. రోజురోజుకు ధరలు పెరిగిపోతున్నాయి. కాబట్టి పెండర్సు పిలిచినప్పుడు ఆ పనులకు డబ్బు హెచ్చుగా కేటాయించి ఫండ్సు రిలీజ్ చేసి ఆ పనులు పూర్తి చేయాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి కమలాదేవి (చెయ్యేరు) :—అధ్యక్ష మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని లోపాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. రోడ్ ట్రాఫిక్ ఇంప్రూవ్ అయింది. రోడ్స్ రిపేరు చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. కాని ఫండ్సు లేనందువలన యీ రోడ్స్ డిలాపిడేటెడ్ కండిషనులో ఉన్నాయి. ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. ఆర్. టి. సి. వారి ఆదాయం

నుంచి కొంత డబ్బు ఆర్. అండ్ బి వారికి కొంత గ్రాంటుగా యిస్తే యీ రోడ్స్ బాగుచేయడానికి అవకాశం ఉంటుంది తరువాత గ్రాండుట్రంకు రోడ్డుకూడా డిలావి పెడెడ్ కండిషన్‌లో ఉంది. ఉండూరు బ్రిడ్జి రీ కన్‌స్ట్రక్టు చేయాలి తరువాత ఈ జి టి. రోడ్డుకు కనెక్టెడ్ రోడ్సుకూడా బాగా లేవు. ఆ కనెక్టెడ్ రోడ్సు బాగుచేయడానికి ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను మునిసిపల్ ఏరియాలో ఉన్న పోలీసు లైన్స్ ఆర్ అండ్ బి వారిక్రింద ఉన్నాయి ఆ రోడ్సు ఇంప్రూవ్ చేయడం లేదు. ఆ రోడ్స్ ఇంప్రూవ్ చేయడానికి మునిసిపాలిటీవారు కాని ఆర్. అండ్ బి. వారుకాని ముందుకు రావడంలేదు. ఆ లైన్సు మునిసిపాలిటీవారికి ఇస్తే బర్డెన్ తగ్గుతుంది. వెనుముళ్లకూళ్ల రోడ్డు జిల్లాపరిషత్తునుంచి తీసుకుని ఆర్ అండ్ బి. వారు చేయాలి. జిల్లాపరిషత్తువాటికి డబ్బు లేనందుకు వారు మెయిన్‌టెయిన్ చేయడం లేదు. పేకేరు బాలాంతరం రోడ్డు ముఖ్యమైనది. అది బైపాస్ రోడ్డు చేయాలి తరువాత పిఠాపురం అర్యాపటం రోడ్డు బైపాస్ రోడ్డు చేయాలి. ఆలమూరు కోటిపల్లి రోడ్డు సగం వరకూ బ్లాక్ టాప్ అయింది. అది పూర్తిచేస్తే బస్సురూటు వేయవచ్చు. 15-20 లంక గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది. తరువాత పోర్టు విషయంలో ఆంధ్రరాష్ట్రంలో ఉన్న పోర్టులలో వైజాగు పోర్టు చాలా రద్దీగా ఉంది. మైనరు పోర్టులు అభివృద్ధి చేయాలి విశాఖపట్టణం తరువాత కాకినాడ, కృష్ణపట్టణం మచిలీపట్టణం ముఖ్యమైనవి కృష్ణపట్టణం నేషనల్ హార్బరుగా ఉంది. అది మేజరు పోర్టుగా అభివృద్ధి చేయాలి అక్కడ వెపెల్సుకూడా ఉంటాయి. కాకినాడ పోర్టు అభివృద్ధి చేస్తే ఎరువుల ప్లాంటు అక్కడ కట్టవచ్చు. నాగార్జున ఫెర్టిలైజరు ప్లాంటు పని జరగాలి. తరువాత కాకినాడ పోర్టు ఇంప్రూవ్ చేసి 8 కోట్ల రూ లు. ఖర్చు చేస్తామంటున్నారు అది ప్రభుత్వం అలాట్‌మెంటు చేయాలి.

12-10 p. m. ప్రతి జిల్లాలోను ఒక భారీ పరిశ్రమ పెడతామని ఇండస్ట్రీసు మినిస్టరుగారు, చీఫ్ మినిస్టరుగారు అంటున్నారు. ఈసారి గోదావరిని చిన్న చూపు చూస్తున్నట్లు కనిపిస్తుంది. కాకినాడలో ఫెర్టిలైజర్సు ప్లాంటు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. అది రావాలంటే కాకినాడ పోర్టు ఇంప్రూవ్ కావాలి. రోడ్డు ట్రాన్స్‌పోర్టు వాటర్ సప్లయి గోదాన్సు ఫెసిలిటీసు చేయకపోతే ఫెర్టిలైజర్సు ప్లాంటు రాదని నా అభిప్రాయం. కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఈ పోర్టును డెవలప్ చేయాలని మనవి చేస్తున్నాము. టేనిపల్లా ఫారిన్ క్రెడిట్ మనకు ఎక్కువ వస్తుంది. రైతులకు లాభకరంగా ఉంటుంది ఫిషరీసుకు లాభదాయకంగా ఉంటుంది. వీటన్నింటి దృష్ట్యా కాకినాడ పోర్టును డెవలప్ చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్ వెంకటధర్మం :—అధ్యక్ష, రోడ్డు డెవలప్‌మెంటు పబ్లిక్ వర్క్సు శాఖకు శ్రీ వెంకట్రావుగారు, పోర్టు డెవలప్‌మెంటు శాఖకు శ్రీ మునిస్వామిగారు మంత్రులుగా వచ్చినందుకు మనం గర్వించవలసిన అవసరం ఉంది. ఈ రోడ్లు అనేవి సెంట్రల్ గవర్నమెంటు నాన్ ప్రొడక్టివ్ కాటగిరీ క్రింద చేసి వీటికి తక్కువ కేటాయి చడం జరుగుతున్నది. అది తప్పుడు అభిప్రాయం. ఈ కమ్యూనికేషన్సు ఉంటే ఏ డెవలప్‌మెంటుకు అయినా అవకాశం ఉంటుంది, లే.పోతే లేదు. Roads

are really life-lines for any progress or production. దానిని మరచిపోయి ఏవో వేస్టుఫుల్ స్కీమ్సుకు ఇస్తున్నారు రోడ్సుకు తక్కువ కేటాయింపు జరుగుతున్నది. ఈ విషయం మంత్రిగారు గమనించి ఉన్నారనుకుంటాను మనం చెప్పవలసిన అవసరం లేదు వారు దానికి చాలా కృషి చేస్తున్నారనే నమ్మకం ఉంది. మనకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎక్కువగా రావలసినటువంటి అవసరం ఉంది మూడవ పంచవర్ష ప్రణాళికలో 7.5 కోట్లు అయితే నాల్గవ పంచవర్ష ప్రణాళికలో 10 3 కోట్లు అయితే 5వ పంచవర్ష ప్రణాళికలో ఇప్పటికి అలాట్ చేసింది 2 కోట్లు మాత్రమే రూ 2 కోట్లు ఏమి చేయాలో వారికే తెలియాలి రాజమండ్రి బ్రిడ్జికి స్టేట్ అలాట్‌మెంటు 5 2 కోట్లు కాని ఈ సంవత్సరం మనం తీర్చవలసింది ఒక కోటి రూపాయలు మనకు బడ్జెటులో మొత్తం 2 కోట్లు ఇస్తే-ఒక కోటి రూపాయలు రాజమండ్రి బ్రిడ్జి తచ్చివేస్తే మిగిలిన ఒక కోటి రూపాయలతో ఏమి చేస్తారో తెలియకుండా ఉంది సెంట్రల్ గవర్నమెంటు నుంచి మనం కొన్ని ఫండ్సు యుటిలైజు చేసుకోవలసి ఉంది ఇప్పుడు రైల్వే వర్క్సు క్రింద మనకు కొంత ఫండు వస్తున్నది అది సెంట్రల్ గవర్నమెంటు నుంచి మనకు వచ్చేటువంటి ఫండు దానితో అనేకచోట్ల రోడ్లు. ఓవర్ బ్రిడ్జెస్, అండర్ బ్రిడ్జెస్ వేస్తున్నారు విజయవాడ, గుంటూరు మార్గంలో మంగళగిరి దగ్గర ఒక ఓవర్ బ్రిడ్జి ఆవశ్యకం ఉందని చెప్పి చాలా కాలంనుంచి డిమాండు చేస్తున్నారు ఒక స్టేజిలో గవర్నమెంటు యాక్సెప్టు చేసిందని చెప్పారు మంగళగిరి దగ్గర ఒకి బోర్డు ఓవర్ బ్రిడ్జి స్టార్సు ఫ్రం హియర్ అని పెట్టారు. ఈ లిస్టులో చూస్తే రైల్వే సేఫ్టి వర్క్సు క్రింద కాని మరొక దాని క్రింద కాని ఈ బ్రిడ్జి వేస్తున్నట్లు కనిపించదు ఇది ఎప్పుడు వస్తుందో అర్థం కాకుండా ఉంది. సెంట్రల్ గవర్నమెంటు రైల్వే బోర్డు నుంచి మనకు కొంత అమౌంటు వస్తున్నది. 1974–75 అలాట్‌మెంటు క్రింద మనకు 25.7 లక్షలు వస్తే డిశంబరువరకు అందులో ఖర్చు పెట్టింది 21 53 లక్షలు దానాపు 5 లక్షల రూపాయలు ఇంకలో ఖర్చు పెట్టవలసి ఉంది. ఈ స్టేట్‌మెంటు తయారు చేసినది నిన్న. మొన్న మిగిలిన డబ్బు ఖర్చు పెట్టారా లేరు లాప్సు అయిందా అనే విషయం మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. సెంట్రల్ రైల్వే బోర్డు ఫండు క్రింద ఇదివరకు ఒక ప్రపోజలు ఉంది విజయవాడనుంచి గుంటూరువరకు ఉన్నటువంటి రోడ్డును పోర్ లైను రోడ్డు క్రింద కన్వర్టు చేయాలని స్టేట్ గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటుకు ఇదివరకు రిపెండు చేసింది కాని ఆ ప్రపోజలు ఇంతవరకు స్టేట్ గవర్నమెంటు తీసుకొని రాలేకపోయింది అది సెంట్రల్ గవర్నమెంటుకు నచ్చచెప్పి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను శ్రీ వెంకట్రావు గారు కరప్షనుకు పేరుపొందిన డిపార్టుమెంటును నెత్తిమీద పెట్టుకున్నారు వారు ఏ రకంగా నిర్వహిస్తారో చెప్పలేము పి. డబ్ల్యు డి. అంటే కాంట్రాక్టర్సుకు వారు దోచుకునే ఇళ్లు అని పేరు వారు మంత్రిగా వచ్చిన తరువాత ఆ చెడ్డ పేరు తగినట్లుగా కనిపిస్తున్నది చిలకలూరిపేట నుంచి మేదరమెట్లకు 12 కిలో మీటర్ల రోడ్డు వేసారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఒక టీము వచ్చి ఆ రోడ్డును ఇనస్పెక్టు చేసి ఇది వేసిన తీరును క్రిటిసైజు చేసి ఆ రోడ్డు మళ్లీ వేస్తే తప్ప నిలవదని అబ్జర్వేషను చేసినట్లుగా మాకు తెలుస్తున్నది. వెంకట్రావుగారు దీనికి మినిస్టరుగా వచ్చిన తరువాత కూడా ఇంత ఆధ్వాన్నంగా రోడ్లు వేయడం ఎందుకు జరుగుతున్నదో

చెప్పాలి. షుగర్ ఫ్యాక్టరీసుకు సంబంధించి రోడ్లు ఉన్నాయి షుగర్ టాక్సులో నుంచి వచ్చేటటువంటి సెస్‌తో వారు రోడ్లు వేసుకోవచ్చు అవి సరిగా వేయడం లేదు. ఉదాహరణకు ఛాగల్లు షుగర్ ఫ్యాక్టరీ ఉంది అది కట్టి ఇప్పటికి 14 సంవత్సరాలైనది. ఇంతవరకు వాటి రోడ్లు రిపేయిర్లు కాలేదు అవి రోడ్లుగా ఉండవు గోతులు లాగ ఉంటాయి ఉన్నటువంటి అనుభవం ప్రకారం రోజుకు ఒక బండి అయినా విరిగిపోతుంది యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. వారి దగ్గరనుంచి సెస్ వసూలు చేసి కేవలం రోడ్లుకు ఖర్చుపెట్టాలి అట్లాగ వసూలు చేసి ఈనాడు రోడ్లు ఇవ్వలేకపోతున్నాము ; చేయలేకపోతున్నాము మన మంత్రిగారు ఆ విషయాలన్నీ విచారించవలసిన అవసరం ఉంది మనకు మిక్సింగు ఎక్విప్‌మెంటు కోసం సెంట్రల్ గవర్నమెంటువారు 73.5 లక్షలు లోను ఇచ్చారు మన స్టేట్ గవర్నమెంటు దగ్గర డబ్బు లేదని మన స్టేట్ గవర్నమెంటువారు కాంట్రాక్టర్సుకు 80 లక్షలు లోను ఇచ్చారు ఎక్విప్‌మెంటు కొనడానికి. స్టేట్ గవర్నమెంటు డిపార్టుమెంటల్ వర్క్సు చెకప్ చేయాలని సెంట్రల్ గవర్నమెంటు లోను ఇస్తే అది తీసుకొనివెళ్ళి కాంట్రాక్టర్లకు లోనుగా ఇవ్వడం ఏ రకంగా సమర్థనీయమో ఆలోచించాలి. ప్రజల నుంచి కోఆపరేషను లేదా అంటే చక్కటి కోఆపరేషను ఉంది అది మినిస్టరుగారు కూడా స్వయంగా చూసారు చిలకలూరిపేట దగ్గర ప్రజలు డబ్బు వసూలు చేసి 2, 3 మైళ్ళు రోడ్డు వేసుకున్నారు. అది మంత్రిగారి చేత ఓపెన్ చేయించారు. ప్రభుత్వానికి వచ్చిన నిధులు ఎక్కువగా దుర్వినియోగం అవడంవల్ల వర్క్సు సాగడంలేదు. ఆ విషయం మంత్రిగారికి తెలుసు. ఇక రేవులను చూస్తే అది చాలా నెగ్లిజెబ్‌ల్ సబ్జక్టు. అది ప్రభుత్వానికి పట్టడంలేదు, ప్రజలకూ పట్టడంలేదు. ఈ విషయంలో శ్రీ ముసిస్వామిగారు సమర్థనీయంగా పని చేస్తారని ఆశిస్తున్నాము శ్రీ సి వి. కె రావుగారి కృషివల్ల కాకినాడలో ఒక ఫెర్టిలైజర్సు ప్లాంటు వచ్చింది. విశాఖపట్టణం వరకు వచ్చినటువంటి ఎరువులు కాకినాడకు రైలులో వస్తున్నాయి దానికి చాలా ఖర్చు అవుతున్నది విశాఖపట్టణం నుంచి కాకినాడకు ఎరువులు సముద్రం నుంచి వస్తే ఖర్చులు తగ్గుతాయి ఇక్కడున్నటువంటి నోటు ప్రకారంగా చూస్తే-బ్యారేజి స్కీము అని 9.55 కోట్లతో ఒక స్కీము తయారు చేస్తే ప్లానింగు కమిషన వారు దానికి ఒక టీమును వేసారు వారు ఆది ఇన్‌వెస్టిగెటు చేసి ఫీజిబుల్ అని రిపోర్టు ఇచ్చారు అది త్వరలో క్లియర్ చేయవలసిన అవసరం ఉంది స్టేట్ క్రింద వచ్చేటటువంటివి కొన్ని మైనర్ పోర్టు ఉన్నాయి వాటిని అభివృద్ధి చేయాలి మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది దానికి 1971 లో 184 07 లక్షలతో ఆడ్మినిస్ట్రేషన్ శాంక్షను అయినట్లు మన నోటులో కనిపిస్తున్నది 5 వ పంచవర్ష ప్రణాళికలో 170 లక్షలు బ్రేక్ అప్ చేస్తూ 120 లక్షలు ఇచ్చినట్లుగా నోటులో పెట్టారు. 1974-75 లో 10 లక్షలు ఇచ్చారు 5 సంవత్సరాలకు 120 లక్షలు ఇవ్వవలసి ఉండగా సంవత్సరానికి 10 లక్షలు ఇస్తే ఎలాగ? సంవత్సరానికి 10 లక్షలు చొప్పున 5 సంవత్సరాలకు 50 లక్షలు అవుతుంది. దీనిలో బ్రేక్ అప్ ప్రకారం ఆది పూర్తి కాదు కదా. ఇలాగ ఏ మాత్రం డెవలప్ చేస్తారో అర్థం

12-20 p m. కాకుండా ఉంది చిన్న చిన్న పోర్టులు ఉన్నవి. ఓడరేవు ఉంది. దానిచరిత్ర చూస్తే

12-20 p.m.

ఒకప్పుడు అది చాలా ప్రసిద్ధమైన వోడరేవు. అక్కడనుండి విదేశాలకు వాణిజ్యం జరుగుతూ ఉండేది ఇపుడు ఆ వోడరేవు డెవలప్‌మెంట్‌కు ఎక్కడా ఎలాట్ చేసినట్లు కనబడటంలేదు నిజాంపట్నం, భీమునిపట్నం ఇట్లాంటివి చాలా పోర్టులు ఉన్నవి. ఈ వోడ రేవులనుండి విదేశాలతో వర్తక సంబంధాలు ఉన్నట్లు చరిత్ర చెబుతున్నది. వాటిని మనం యీనాడు నెగ్‌లెక్ట్ చేస్తున్నాము ఈ పోర్టులను కేవలం వర్తకము కొరకే కాకుండా, ప్రయాణమునకు కూడ సముద్రమును ఉపయోగించుకోవాలి విశాఖపట్నంనుండి కాకినాడ రైలుద్వారా వచ్చేదానికంటె సముద్రము ద్వారా వస్తే చాలా తక్కువ దూరం అవుతుంది. బర్మా, సుమిత్రా దేశాలకు ఎయిర్ ట్రావెల్ చేస్తే ఎక్కువ డబ్బు అవుతుంది ఆయాదేశాలతో సముద్రయానానికి ఫెసిలిటీస్ ఎక్కువ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

(శ్రీ) పెళ్ళకూరు రామచంద్రారెడ్డి (కొవ్వూరు) – అధ్యక్షా, పి డబ్ల్యుడి డిపార్టుమెంట్ చాలాముఖ్యమైన డిపార్టుమెంట్ రోడ్స్‌యొక్కస్థితిగతులుబట్టి ఆదేశంయొక్క పరిస్థితి అర్థం అవుతుంది దేశంయొక్క సౌభాగ్యము ఆ దేశంలో ఉన్న రోడ్స్ మీద ఆధారపడి అర్థం అవుతుంది రోడ్స్ ఉన్నచోట్ల ఏ వ్యాపారమయినా ఏ వ్యవసాయం అయినా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంది. రోడ్స్ లేనిచోట్ల చాలామంది నష్టపడుతున్నారు నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు తాలూకాలో ఉన్నటువంటి ఆప్పారావుపాలెం, బట్టెపాలెం గ్రామాలలో-అక్కడ రోడ్స్ సౌకర్యాలు లేనందువల్ల పుట్టి 30 రూ ల తేడాతో అక్కడి రైతులు వస్తు అమ్ముకొంటున్నారు. అక్కడ రోడ్స్ లేనందువల్ల 30 రూ. తగ్గించి వారు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది. రోడ్స్ వేసినచోట్ల బస్సురూట్ పెడుతున్నారు ఎంతో టాక్స్ వసూలు చేస్తున్నాము. ఈ హైవేస్ డిపార్టుమెంటుకు ఎక్కువ డబ్బు కేటాయించిన ఎడల, ఎక్కువ రోడ్స్ వేసి ఎంతోమంది ప్రజలకు ఉపయోగం కలుగజేయటానికి వీలుంటుంది. ఈ రోడ్స్ పనులు-జిల్లా పరిషత్, పంచాయితీ సమితులు హైవేస్ డిపార్టుమెంటు యీ మూడు డిపార్టుమెంట్స్‌చేత చేయించటంవల్ల –సక్రమంగా పని జరగటంలేదు. ఈ పంచాయితీ సమితులతో స్టాఫ్‌కు జీతాలకే డబ్బు లేదు. ఇక రోడ్స్ వేయటం మా వల్ల కాదని వారు చెబుతున్నారు. ఈ రోడ్స్ అన్నీ హైవేస్ డిపార్టుమెంటువారు తీసుకొని, సక్రమంగా నిర్వహించినట్లయితే యీ కీర్తి అంతా యీ డిపార్టుమెంటుకు వస్తుంది. ఆ పనులు చేసి యీ రాష్ట్రానికి గౌరవం చేకూర్చవలసిన ఆవసరం ఎంతైనా ఉంది. నెల్లూరు జిల్లాలో రోడ్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. సక్రమంగా రోడ్స్ లేనప్పుడు—గ్రామాలకు పోవటానికి చాలా కష్టమైన పరిస్థితి ఉంది. రాజపాలెం టు రామతీర్థం, రాజపాలెం టు బుచ్చిరెడ్డి పాలెం, రాజపాలెం టు సుడివర్తి రాజపాలెం టు ఈటుకూరు రోడ్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నవి. నెల్లూరు నుండి కుదితిపాలెంకు బస్సురూట్ ఉన్నది 10 బస్సులు నడుపుతున్నారు. ఇపుడు ఆ రోడ్ బాగాలేదని–ఆ బస్సువారు బస్సులు నడపటం ఆపివేయటం జరిగింది. నెల్లూరు నుండి మైపాడు రోడ్ రిపేర్ చేయకపోవటంవల్ల ఇబ్బందిగా ఉంది. ఈ విషయంలో మంత్రిగారు ఎక్కువ శ్రద్ధ వహించి యీ రోడ్స్ అన్నీ వెంటనే రిపేర్ చేయించవలసినదిగా కోరుతున్నాను రామతీర్థం అనే గ్రామంలో 5 వేలమంది బెస్తవారు వేదవారు ఉన్నారు ఆ గ్రామంలో బకింగ్ హోమ్ కెనాల్‌మీద బ్రిడ్జి

లేనందువల్ల, ఇవతలవారు అవతలకు, అవతలవారు ఇవతలకు — రాకపోకలకు ఇబ్బందిగా ఉంది ఇది ఫిషరీస్ డిపార్టుమెంట్ నుండి జరిగే పని కాదు కాబట్టి యీ హైవేస్ డిపార్టుమెంటువారు ఆ బ్రిడ్జి వేయి చవలసినదిగా నేను కోరుతున్నాను నెల్లూరు జిల్లా కృష్ణపట్టణం రేవు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టటం సంతోషకరమైన విషయము. ఎన్నో సంవత్సరాల నుండి కోరుతున్నటువంటి యీ కృష్ణపట్టణం రేవు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినపుడు—దానికి చిన్న మొత్తం కేటాయించినందువల్ల ఆ పని ఎన్ని సంవత్సరాలకూ పూర్తికాదని అనిపిస్తున్నది. కృష్ణపట్టణం రేవుకు ఎక్కువ డబ్బు కేటాయించి త్వరిగా ఆ పని పూర్తి చేయించాలని కోరుతున్నాను పి.డబ్ల్యు.డి. డిపార్టుమెంట్ నెల్లూరులో అండర్ బ్రిడ్జి కడుతున్నారు అది ఆలస్యంగా కట్టటంవల్ల అక్కడ ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతున్నారు అక్కడ దాదాపు 100 బస్సులు ప్రయాణం చేస్తూ ఉన్నవి ఇపుడు ఆ పని త్వరిగా పూర్తి చేయనందువల్ల 100 బస్సుల ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు ఆ పని తొందరగా పూర్తి చేయించాలని కోరుతున్నాను స్వర్గీయ రాజగోపాలాచారిగారు చెప్పినట్లు పి.డబ్ల్యు.డి డిపార్టుమెంట్, అందులో ఉన్న కంట్రాక్టర్స్ మనకు ప్రధాన శత్రువులని చెబుతున్నాను కాబట్టి పి.డబ్ల్యు.డి వర్క్స్ డిపార్టుమెంట్ ద్వారా చేపట్టి, డిపార్టుమెంట్ చేసే పనిని ఆదర్శంగా పెట్టుకొని కంట్రాక్టర్స్ అదేవిధంగా చేసేటట్లు, ప్రజలకు ఎక్కువ లాభదాయకంగా రోడ్స్ నిర్మించేటట్లు చేయవలసినదిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి లక్ష్మణరావు (బందరు) —అధ్యక్ష, పోర్టు మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్‌ను సమర్థిస్తూ చాలా వివరాన్ని తెలుపుతున్నాను ఈ పోర్టు కోసం కేవలం 65 లక్షల రూపాలు మాత్రమే కేటాయించారంటే—బహుశా ఆ మొత్తం మంత్రిగారి యొక్క, ఆఫీసర్స్ యొక్క ట్రావిలింగ్ ఎలవెన్సెస్ కోసమే పెట్టుకొన్నారేమోనని అనిపిస్తున్నది ఎంతో డెవలప్ చేయవలసిన పనికి యీ రోజు 67 లక్షలు మాత్రమే ఎలాట్ చేశారు మచిలీపట్నం సెంట్రల్లీ లొకేటెడ్ పోర్టు ఆ పోర్టు నుండి కొన్ని లక్షల టన్నులు ఎగుమతి అవుతున్నది. బ్రిటీష్‌వారి పైమ్‌లో—1934 లో—ఆ పోర్టు ఇంటర్ నేషనల్ పోర్టుగా ఉండినది. తర్వాత—మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు అది నేషనల్ పోర్టుగా చేశారు ఇపుడు దానిని రీజనల్ పోర్టుగా చేశారు. క్రమక్రమంగా దీని అభివృద్ధి ఏ విధంగా వెడుతున్నదో సింహావలోకనం చేసుకొంటే అర్థం అవుతుంది.

మచిలీపట్నం రేవు అభివృద్ధి గురించి గోలే కమిటి ఒక కోటి 84 లక్షల రూ.లు ఎస్టిమేట్ వేశారు అయితే ఇప్పటివరకు స్లోప్ వర్క్‌కు 15 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు. కాండ్ పంప్‌కు ఆర్డర్ ప్లేస్ చేసి ఫారిన్ నుండి తెస్తే తప్ప—ఆది డెవలప్ చేయలేని పరిస్థితి ఉంది కాండ్ పంప్స్ పని చేయాలి తప్ప—వేరే మార్గం లేదు 30 లక్షలు ఇన్‌వెస్టు చేసి ఫారెన్ నుండి కాండ్ పంప్స్ ఇంపోర్ట్ చేయటం అంటే జరగని పని కాండ్ పంప్స్ ఉంటేగాని జట్టీ పెట్టటానికి వీలు లేదు జట్టీ పెడితేగాని డ్రెడ్జింగ్‌కు వీలు లేదు ఈ రోజువరకు కాండ్ పంప్స్‌కు ఆర్డర్ చేయకుండా ఉన్నారంటే—యీ మచిలీపట్నం పోర్టు డెవలప్ చేయాలనే ఉద్దేశ్యం వీరికి ఏమి ఉన్నదో అర్థం అవుతుంది. ఈ కాండ్ పంప్

తెచ్చి జట్టీ పెట్టకపోయినా ఇపుడు ఉన్న బార్‌ను కట్‌టపెన్ చేసి గ్రెయిన్ చేస్తే కాకినాడ పోర్టు డెవలప్ చేసినట్లు డెవలప్ చేయటానికి వీలవుతుంది. ఈ విధంగా చేస్తే త్వరగా డెవలపె చేయటానికి, తక్కువ ఎమౌంట్‌తో డెవలప్ చేయటానికి అవకాశం ఉంటుంది

అయితే బందరు రేవుకోసం 40 బోట్లు రూ 20 లక్షలతో కట్టాలి అన్నారు. 12-30 p m. ఇప్పటికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలనుంచి నాలుగు బోట్స్ కట్టారు ఇప్పటికి రూ 10 లక్షలు యిన్వెస్టు చేశారు ఈ పోర్టును రివైవ్ చేయాలంటే 1000 మందికి అధరువు చూపించాలంటే ఒకే ఒక మార్గం. 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి డిపార్టుమెంటువారు కట్టాలంటే యించుమించుగా 10 సంవత్సరాలు పడుతుంది. జరిగే పని కాదు కడిలూరులో మచిలీపట్టణం పోర్టుకు సరిపోయే బోట్స్ యించుమించుగా 600, 700 బోట్స్ ఉన్నాయి ఆక్కడికి వెళ్ళి రూ 10 లక్షలు ఖర్చుపెట్టి 30 బోట్స్ కొని తీసుకువచ్చినట్లయితే వెంటనే షిప్‌మెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది దానివల్ల యించుమించుగా 1000 మంది బ్రతకడానికి అవకాశం ఉంటుంది పోర్టు అడ్వయిజరీ బోర్డు మీటింగులో కాకినాడలో నిర్ణయించాము మా తిగారి దృష్టికి ఎందుకు రాలేదో తెలియలేదు. దానికి మంత్రిగారు చైర్మన్‌గా ఉండి కడలూరులో కొనుక్కొని తీసుకువస్తే మంచిది అని కూడ చెప్పుకొనడం అందరికీ తెలిసిన విషయమే

సెయిలింగ్ వెసెల్సు ఉన్నాయి. మైనర్ పోర్టు యించుమించుగా 9 పోర్టు ఉన్నాయని వ్రాస్తున్నారు మేజర్ పోర్టు విశాఖపట్టణం. మిగతావి అన్నీ మైనర్ పోర్టు. మైనర్ పోర్టు డెవలప్ కావాలంటే ఒకటే ఒక మార్గం యున్నది సెయిలింగ్ వెసెల్సుకు సెంట్రల్ గవర్నమెంటు మూడువంతుల మొత్తం లోన్ క్రింద యిన్‌వెస్టుమెంటు చేస్తున్నారు. ఒక వంతు ప్రైవేట్ పార్టీస్‌ను పెట్టుకోమన్నారు. మైనర్ పోర్టు అన్ని ఒక సెయిలింగ్ వెసెల్స్‌తోనే రివైవ్ అవుతాయి తప్ప వేరే మార్గం లేదు. సెంట్రల్ గవర్నమెంటు రూ 1 కోటి 50 లక్షలు శాంక్షన్ చేశారు కాబట్టి ఆ అమౌంటు అంతా తీసుకువచ్చి, కళింగపట్టణం, కృష్ణపట్టణం, మచిలీపటణం, నరసాపురంలలో సెయిలింగ్ వెసెల్స్ కట్టినట్లయితే ఏ పోర్టుకు ఆ పోర్టులో లైఫ్ వస్తుంది. సెయిలింగ్ వెసెల్సు 400 టన్నులు, 300 టన్నులు బోట్స్. కనుక కబగబా పని చేసి కన్‌స్ట్రక్టు చేసినట్లయితే వర్కర్సు బ్రతుకుతారు. సెయిలర్స్ బ్రతుకుతారు సెయిలింగ్‌వల్ల ప్రేడ్ బ్రతుకుతుంది దానిరూపంగా గవర్నమెంటుకు ఆదాయం వస్తుంది చిన్న చిన్న పోర్టులోకి పెద్దపెద్ద స్టీమర్స్ రావడం జరగవి పని సెయిలింగ్ వెసెల్స్ చిన్న చిన్న బోట్సు కనుక ఆ పోర్టులో యాంకర్ వేసుకోని లోడింగు అన్‌లోడింగు జరగడానికి వీలుగా ఉంటుంది. కాబట్టి ఈ రూపంగా మైనర్ పోర్టును డెవలప్ చేయడానికి స్కోప్ ఉన్నది. స్టీమర్‌కు యావరేజ్‌న వాలుగువేల టన్నులు యిస్తే గాని రాని పరిస్థితులలో ఎక్స్‌పెక్టు చేయడం కూడ అనర్థదాయకం. సెయిలింగ్ వెసెల్ యిండస్ట్రీని డెవలప్ చేయమని కోరుతున్నాను.

సభ్యులంతరు ఎప్పటికప్పుడు హైదరాబాద్ రావడం, హైదరాబాద్‌లో ఎక్కువగా పని ఉండడం, అసెంబ్లీ ఉండనీయండి, కమిటీ మెంబర్సుగా రానీయండి,

ఏదో రూపంగా మెంబర్స్ అందరు ఇక్కడికి వస్తూ ఉంటారు మొత్తంమీద అన్ని డిపార్టుమెంట్సు హెడ్ క్వార్టర్సు హైదరాబాద్‌లో ఉండి ఒక్క స్టేట్ పోర్టు ఆఫీసు కాకినాడలో ఉండడంలో అర్థంలేని పని నెల్లూరు నుంచి శ్రీనివాసుల్ రెడ్డిగారు కాకినాడకు వెళ్లి మాట్లాడే దానికంటె మాటిమాటికి యిక్కడకు వస్తున్నారు కాబట్టి యిక్కడే స్టేట్ పోర్టు ఆఫీసర్‌తో సంప్రదించి గవర్నమెంటులో ఏమి జరుగుతున్నదో తెలుసుకోడానికి వీలు అవుతుంది కాని దీనికోసం ప్రత్యేకంగా కాకినాడ వెళ్లాలంటే జరగని పని. స్టేట్ పోర్టు ఆఫీసు హైదరాబాదులో పెట్టి, కాకినాడలో పోర్టు ఆఫీసర్‌ను ఎలాట్ చేశారు మచిలీపట్టణంలో ఒకరిని ఫిక్స్ చేశారు. కాబట్టి వారిద్దరు పోర్టు ఏరియాలో వారు చూసుకోగలరు మిగతా పోర్ట్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ కన్వీనియన్స్ కోసం హైదరాబాద్‌లో పెట్టినట్లయితే చాల తేలికగా ఉంటుంది డెవలప్ చేయడానికి కన్సల్టు చేసి గబగబ వర్క్స్ చేసుకోడానికి అవకాశం ఉంటుందని తెలియపరుస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెపుతున్నాను

శ్రీ సి వి. కె రావు —అధ్యక్ష, పబ్లిక్ వర్క్స్‌శాఖ డిమాండు, ఓడరేవుల డిమాండుపై యిద్దరు మంత్రుల వ్యవహారం పరిశీలించవలసి యున్నది ముఖ్యంగా పబ్లిక్ వర్క్స్ శాఖ ఈనాడు ఎక్కువగా కాంట్రాక్టర్సుపైన ఆధారపడి యున్నదేమోననుకుంటున్నాను ఎందుచేతనంటే దీనిమీద టిక్కెట్ చేసే వ్యక్తులు కాంట్రాక్టర్సుగా ఉన్నారు ఈ సందర్భంలో డిపార్టుమెంటు చాల జాగరూకతతో వ్యవహరించి సమర్థవంతులైన నిర్వాహకులు పని చేయకపోయినట్లయితే మన వర్క్స్ అంతా కాంట్రాక్టర్ చేతులలో యిమిడిపోతుంది నేను ప్రత్యేకంగా ఆఫీసర్‌లపైన నెపాన్ని ఆరోపించడంలేదు. ఆఫీసర్‌లు అచ్చితంగా ఉండకపోయినట్లయితే ఈనాడు సగం పనులు జరగడం, సగం పనులు ఆగిపోవడం, జరిగిన పనులలో కూడ ఈ రోడ్ల విషయంలో లోపాలు ఉండడం, ఈ కాంట్రాక్టర్స్ యొక్క మహిమవల్ల రాజకీయ వాదులు చాల మంది కాంట్రాక్టర్స్‌గా తయారై పోవడంవల్ల జరుగుతున్నదనే విషయాన్ని హెచ్చరిస్తున్నాను అసలు ఈ కాంట్రాక్టర్స్‌లో 25 పర్సంట్ మామూళ్ళు ఉంటాయని వినికిడి అది కాదని ఎవరూ చెప్పలేరు. ఈ విషయంలో ప్రభుత్వం నిజాయితీతో వ్యవహరించాలి అనేటట్లయితే మొట్టమొదట ఈ కల్మషాన్ని తొలగించవలసి ఉంటుంది. రోడ్లయొక్క ప్రాముఖ్యత, భవనాల యొక్క ప్రాముఖ్యత చాల హెచ్చుగా యున్నది మనం ఖర్చుపెట్టే 8 కోట్ల రూపాయలు రోడ్ల నిర్వహణలోను, ఒకటిన్నర కోటి రూపాయలు భవనాల నిర్వహణలోను ఒక్క పైస కూడ దుర్వినియోగం కాకుండా చూడవలసి యున్నది. ఇది ఒక్క మంత్రియొక్క నిజాయితిపైన, మరొక దానిపైన ఆధారపడేది కాదు. ఇప్పుడు ఉండే వ్యవస్థ వెస్టెడ్ యింటరెస్టుతోను, దోపిడిదారుల పెత్తనంతోను ఉండడంవల్ల ఈనాడు ప్రధానమైన రాకపోకల సదుపాయాలు, వ్యవసాయాభివృద్ధికి పారిశ్రామిక పురోభివృద్ధికి ఉపయోగపడవలసి విషయం దోపిడి మనుష్యుల చేతులలో పెట్టినట్లయితే ఉపద్రవం ఉంటుంది కనుక కల్మషరహితంగా నిర్వహించాలని మొట్టమొదట హెచ్చరిస్తున్నాను. 28 సంవత్సరాల క్రితం భారత దేశంలో ముఖ్యమైన రాజకీయ నాయకులలో ఒకరు, మద్రాసులో మొట్టమొదట జనరల్,

న్నికలు జరిగినప్పుడు ప్రధమ ముఖ్యమంత్రిగా ఉన్న రాజాజీగారు రెండే రెండు మాటలు అన్నారు "Communists are public enemy No 1" అందులో త్యం లేకపోలేదు పి.డబ్ల్యు.డి. అన్నప్పుడు ప్రభుత్వానే తాను యిముడుకొన్నాడు న్నమాట పి డబ్ల్యు.డి ని ఎనిమిలో లెక్క వేశారు. పి డబ్ల్యు డి పని తక్కువ స్తున్నదని కాదు. వాస్తవంగా, పి.డబ్ల్యుడి పూర్తిగా కాంట్రాక్టర్సు చేతిలో వుంది. 12-40 p m
ంటార్కిక్టర్సు కూడా పాలకవర్గం మనుషులే అయివున్నారు. ఆ వాస్తవాన్ని యడానికి వీల్లేదు

ఇకపోతే, యీ డబ్బు మినహాయిస్తే ఫర్వాలేదు, యీ డబ్బు మినహాయించే దులు ఒక కోటి రూలు ప్రజలనుంచి వసూలు చేయడానికి ప్రభుత్వం హానుకుంటున్నది. ఈనాడు ఎక్కడయినా బ్రిడ్జెస్ కట్టదలచుకుంటే ఆ బ్రిడ్జెస్‌కు సంబంధించి అదనంగా సుంకం విధిస్తానడం ధర్మం కాదు ఈ సుంకం అంతా సామాన్యుడి పై పడిపోతుంది పన్నులు పెంచలేదని ఒక ప్రక్కన చెబుతూ, యీ సుంకాన్ని వేయడం సరి కాదు అని నేను హెచ్చరిస్తున్నాను.

ఇంక, ఈ రోడ్ల పరిస్థితి చూస్తే—మూడు సంవత్సరాలక్రిందట బ్లాక్‌టాప్ 14,750 కిలోమీటర్సు వుంటే, ఇప్పుడు 17000 కిలోమీటర్సు అయినవి, అన్ మెటల్డ్ రోడ్సు మెటల్ చేసినవెన్నో చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది ఎందుకు యీ రోడ్సు మెటల్ చెయ్యలేదు? రోడ్సు ప్రజలు ఎక్కువగా ఉత్పత్తి సాధనాలకు వుపయోగించేవి, నేషనల్ హైవేస్ చూస్తే బ్లాక్ టాప్ రోడ్సు విషయంలో సిమెంటు కాంక్రీటు రోడ్సు విషయంలో ఎక్కువగా పెరగలేదు 99 కిలోమీటర్సు నుంచి 162 కిలోమీటర్సు వరకే యిది పెరిగినదంటే—వెహికిల్స్ ట్రాఫిక్ ఎక్కువగా పెరుగుతున్న యీ రోజులలో యివేమీ పట్టించుకుని రోడ్ల పరిస్థితి యింకా ఎక్కువగా చేయలేకపోయినారంటే యిది ప్రభుత్వ అసమర్థతే అనపలసి ఉంటుంది. యువకుడైన మంత్రి ఇందులో వున్నాడు, ఆయన ఎక్కువ శ్రద్ధతో పని చేయవలసి వుంది. రాజకీయాలు కట్టిపెట్టి—ఆయనను రాజకీయాలు ఎంతవరకు వుపయోగ పడ్డాయో నాకు తెలియదుగాని, ఇది బాధ్యతతో కూడిన వ్యవహారం కాబట్టి ఆయన శ్రద్ధవహించాలని కోరుతున్నాను.

ఇకపోతే, కాకినాడ గురించి నేనుఎట్లాగూ చెప్పకతప్పదు. కాకినాడ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో నేను శాసనసభ్యుడనయి వచ్చినప్పటినుంచి—67 నుంచి అప్పుడు అది ప్రారంభమైంది, యిలాగా అప్పటి మంత్రి చనిపోయారు, ఇంకా కొందరు మంత్రులు దిగిపోయారు ఇప్పుడు యువకుడైనమంత్రి వచ్చారు ఈ కాకినాడ ఓవర్ బ్రిడ్జి విషయం వెంటనే అమలుజరిపించవలసినదిగా కోరుతున్నాను. అలాగే, కాకినాడ సమీపంలో వున్న సామర్లకోట ఓవర్ బ్రిడ్జి కంప్లిట్ అయిందని చెప్పారు. 75 మార్చి వరకు పూర్తి కావచ్చు అంటున్నారు ఈ విషయాలలో చాలా లోపాలున్నాయి. సగం చేశాము, సగం చెయ్యలేదు అని అంటే—ఈ రోడ్సు నిర్వహణలో ఆఫీసర్సు, కాంట్రాక్టర్సు కంటే ప్రధానమైనది—కార్మికులు, వీరు చాలా ఆద్వాన్న దశలో వున్నారు, ముఖ్యంగా ఎన్. ఎం. ఆర్ క్రింద రాత్రింబవ్లు పని చేసే వారు కార్మికులు, వీరి యొక్క యోగక్షేమాల గురించి ఒక్క మాటకూడా యిందులో చెప్పలేదంటే—ఇది పెట్టుబడిదారీ, వెస్టెడ్ ఇంటరెస్ట్సుతో కూడిన

ప్రభుత్వం కాబట్టి దాని స్వభావాన్ని తెలియజేసుకుంటున్నదని చెబుతున్నాను. కార్మికుల యోగక్షేమాలు ప్రధానంగా పట్టించుకోవాలని, వారికి పర్మినెంట్ చెయ్యాలని, వారికి తగు వసతులు కలుగజేయాలని నేను కోరుతున్నాను ఇది లేబర్‌కు సంబంధించినది అయినప్పటికీ, ఈ శాఖకుకూడా సంబంధం వున్నది కాబట్టి యీ మంత్రిగారు యీ విషయాన్ని పట్టించుకుని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేయ్యాలని కోరుతున్నాను

కాకినాడ పోర్టు విషయం తమకు తెలుసు రాష్ట్రానికంటికి వుపయోగపడే ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ తెచ్చిపెట్టారు, అది త్వరగా అమలు జరగాలంటే పోర్టు అభివృద్ధి కావలసిన అవసరం ఎంతైనా వున్నది ఈ సందర్భంలో చాలా కుస్తీ పడుతున్నారు కాకినాడ పోర్టు సరాసరి అభివృద్ధి చేస్తే కాకినాడ పోర్టునుంచి ముడిసరుకు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి వస్తుంది లేకపోతే ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి రావడం సాధ్యంకాదు. అలాగే ఓడరేవు నిర్వహణ శక్తిని 3 లక్షల టన్నులకు పెంచవలసి వున్నది ఆ బాధ్యతను నెరవేర్చాలంటే సెంట్రల్ గవర్నమెంటు తగినంత డబ్బు యివ్వాలి. అందుకు సెంట్రల్ గవర్నమెంటు పది కోట్ల రూ. లయినా యివ్వాలి సెంట్రల్ గవర్నమెంటు ఆంధ్రప్రదేశ్‌ను చాలా ఉద్ధరిస్తున్నదని కబుర్లు చెప్పుతున్నప్పుడు దీనికి కావలసిన పది కోట్లు ఎందుకు యివ్వడం లేదు? దీనికి ప్రత్యేకమైన పుల్స్ ఉన్నాయేమోనని నేను భావిస్తున్నాను. కాకినాడ పోర్టును అభివృద్ధి చేయడంలో ఒక విదమైన చదరంగాన్ని ప్రారంభించారు సరాసరి కాకినాడ పోర్టును అభివృద్ధి చెయ్యడంద్వారా ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి నరుకు సరాసరి రావడానికి అవకాశముంటుంది. లేకపోతే నరుకు వైజాగ్ రేవులో పంపి అక్కడనుంచి రోడ్డుద్వారా ఫ్యాక్టరీకి రావడం సాధ్యమవుతుందా? ఆర్థిక సమస్యను పరిశీలించాలనడమన్నది ఇది ఒక ఎత్తు అన్నమాట. సరాసరి ఈ రేవును అభివృద్ధి చేస్తే, వైజాగ్ రేవుపై ఎద్దడిని కూడా తగ్గించడమేగాక, ఆంధ్రప్రదేశ్‌లో ఒక డెవలప్ అయిన కాకినాడ రేవు వుంటుంది. ఆంధ్రవలన యీ తర్కానికి అవకాశం యివ్వకుండా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని, యీ విషయంలో మునుస్వామిగారి హామీకోవాలని కోరుతున్నాను. మునుస్వామిగారు, మేము ఆంధ్రోద్యమములో వున్నాము అప్పుడు ఆయన ఏమి సాధించినా, సాధించకపోయినా దీనిలోనయినా కసిపం సాధిస్తారని ఆశిస్తున్నాను ఈ అంశంలో ఆయన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను ఈ అంశంపై నేను ప్రభుత్వంపై ప్రత్యేకమైన వత్తిడి తెస్తున్నానుగాని, ఏదో నచ్చచెప్పడానికి వాగ్దానాలు యిచ్చి ఎప్పించుకుంటున్నానని నేను భయపడుతున్నాను ముఖ్యంగా యీ రేవులలో పనిచేసేవారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది ఈ రేవులలో వారి పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది అక్కడవున్న పోర్టు ఆఫీసర్సు చాలా దూరదృష్టితో వ్యవహరించాలి, పోర్టు ఆఫీసర్సు ఫిషర్‌మెన్ రైట్స్‌ను కాపాడాలి సముద్రముపైన ఆధారపడి జీవించేవారు వెనుకబడిన వర్గాలవారు, వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత వుంది ఇది పూర్తిగా శ్రద్ధ చేయబడుతున్నది ఒక పాలసీ స్టేట్‌మెంట్ అడిగినప్పుడు —I think it is better that the Minister takes care of the men behind this who are ingnored.

ఇంక ఎగుమతులు దిగుమతుల విషయంలో కాకినాడ రేవుకు ప్రత్యేకత వుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని అయినా, యీ రేవు అభివృద్ధికి పూనుకోవలసి వుంది, ఎక్స్

పోర్టు చాలా ఎక్కువగా పెరిగిపోతున్నది అందువలన నేనిది చెబుతున్నాను. అలాగే ఇంపోర్టు విషయంలో కూడా వ్యాపారం పెరుగుతున్నది 138 లక్షల ఆదాయం ఈనాడు ఆ రేవువల్ల వస్తున్నది. సుమారు 3 కోట్ల వరకు ఇప్పుడు ఆదాయం రావడానికి అవకాశం వుంది. ఇటువంటి ఆదాయం వచ్చే విషయంలోకూడా ప్రభుత్వం ఎందుకు పూనుకోవడంలేదో నాకు అర్థం కావడంలేదు. దూరదృష్టి లేక, రాజకీయమైన ఒక సెన్సులో పడిపోయి ఈ విషయాన్ని గమనించడం లేదని నేనునుకుంటున్నాను. కాకినాడ రేవువలన 3 కోట్ల రూపాయలు ఆదాయం వున్నది. ఆ ఆవకాశాన్ని వుపయోగించుకోవడానికి, దానిని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై చన్నయ్య —అధ్యక్ష, మన రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ, ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని రోడ్స్ చాలా అధ్వాన్నంగా వున్నవని, రేపల్లె తాలూకాలో ముఖ్యంగా అడివిదీవి—రేపల్లె, రేపల్లె—తుమ్మల రోడ్డు చాలా అధ్వాన్నంగా వున్నవని మనవిజేస్తున్నాను. అక్కడి ప్రజలకు యీ రోడ్లపై తప్ప యింకొక మార్గం లేదు గుంటూరుకు రావడానికి యిదే మార్గం ప్రజలు చాలా అవస్థ పడుతున్నారు మిత్రులు చెప్పినట్లు, రోడ్లు వ్యవసాయానికి చాలా ప్రధానమైనవి అక్కడ రైతులు పండించే పంట బయటకు రావాలంటే, వారు తీసుకురావాలంటే రోడ్లు చాలా అవసరం అందువలన, రోడ్లను అభివృద్ధి చేయడానికి పూనుకోవలసినదిగా కోరుతున్నాను. ఇంక, గర్భిణీ స్త్రీలు తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌కు రావాలన్నా, జిల్లా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌కు రావాలన్నా—చున గవర్నమెంటు వచ్చిన తరువాత ఆ విధంగా రావాలనే కోరిక వారికి వుంది—వారు రాలేని పరిస్థితిలో యీనాడు రోడ్లు వున్నాయి ఈ విషయమై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను విశాఖపట్టణం బందరు రోడ్డు ఉన్నది మొన్ననే—వెల్లటూరు, 12-50 p.m భట్టిప్రోలు రోడు కాంట్రాక్టరులు రావడం, నాలుగివంతు చేయడం, మూడు వంతుల పని వదలిపెట్టడం జరుగుతోంది తుమ్మల రోడ్డుకు గవర్నమెంటు యిచ్చిన గ్రాంట్సు వున్నాయి కాంట్రాక్టర్సు సరిగా పని చేయడంలేదు ప్రజలు అవస్థ పడుతున్నారు ఆ రోడ్డును ప్రభుత్వం తప్పనిసరిగా తీసుకోవాలని కోరుతున్నాను హంసలదీవి అడవిలో మత్స్య ప్రజలున్నారు, వారికి చాలా అవస్థగా ఉన్నది. మచిలీపట్టణం నుంచి అక్కడకు రోడ్డు వున్నది చేపల వృత్తివారున్నారు. పెదపులివర్రు నుంచి పెనుమూడి కెనాలు రోడ్డు వున్నది దానిని చివరలో కొద్దిగా వుండగా పడిలిపెట్టారు ప్రజలు అవస్థ పడుతున్నారు కాబట్టి ఆ రోడ్సును అభివృద్ధి చేయాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెబుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, పి డబ్ల్యు డి. డిపార్టుమెంటు గురించి ఏమి చెప్పాలో అర్థం కావడంలేదు. ఇది చాలా కరప్టు డిపార్టుమెంటు. మినిస్టర్సుకూ, ఆఫీషియల్సుకూ కూడ యిందులో అబద్ధం లేదని తెలుసు, కానీ యీ మాట చెబితే బాధ పడతారు రోడ్సు వేయడం విషయంలో కాంట్రాక్టర్సుతో వీరికి సంబంధాలుంటాయి. ఏ రోడ్డు వేయాలన్నా, ఎంత క్వాంటిటీ మెటీరియల్ వేయాలి, బ్లాక్ టాప్ ఎన్ని అంగుళాలు వేయాలి అనే విషయాలలో ఇంజనీర్సు కాంట్రాక్టర్సుకు

చెప్పాలి. ఆ కాంట్రాక్టర్లు వీరికి డబ్బు యివ్వడంచేత సరైన క్వాంటిటీ వేయకుండానే రోడ్లు ఆగిపోతున్నాయి. ఇంజనీర్లు క్వాలిఫైడ్ పీపుల్ వర్షం వస్తే రోడ్లు చెరువులవుతాయి. బాంబేలో రోడ్ సైడ్లులో గటర్స్ ఉంటాయి వర్షం పడగానే వీరు వెళ్లిపోయేందుకు మధ్యకో ఎత్తుగా వుంది, సైడ్లులో స్లోపింగా వున్నట్లయితే బాగుంటుంది మన ఇంజనీర్లు రోడ్లు సరిగా వేయడంలేదని చెబుతున్నాను వేడ్చల్ నుంచి నిజామాబాదు వెళ్ళేలోపల కల్వర్ట్లు వున్నాయి అవి ఒకే కాంట్రాక్టరుకు యిస్తారు సైడ్లు నుంచి రోడ్లు యిస్తారు. సంవత్సరం పొడుగునా ఆ కల్వర్ట్లు పని పూర్తికాదు, చేస్తూనే వుంటారు ఇన్ని వీండ్లు ఎందుకు తీసుకోవాలి? ఇందులో వీరికి ఏం లాభాలున్నాయి? నేను ప్రశ్న వేసి సంవత్సరమైనా — యింతవరకూ చేయలేదు. లోపరగా ఆ పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాను తరువాత కామారెడ్డి నుంచి గాంధారి రోడ్డు విషయం నేను ప్రతిసారీ బిసినెండ్లు వచ్చినప్పుడు చెబుతూనే వున్నాను 20 మైళ్ళ మెటల్ రోడ్డు వేశారు, దానికి మెయింటెనెన్సు లేదు, ప్రజలిచ్చే యీ డబ్బంతా వేస్టు చేస్తున్నారు పిడబ్ల్యుడి గాంగ్స్ వున్నాయి

(Mr. Speaker in the Chair)

ఆ గాంగ్‌మన్‌తో పని చేయించుకుంటున్నారో లేదో తెలియదు. కామారెడ్డినుంచి ఎల్లారెడ్డి 26 మైళ్ళ రోడ్డు వున్నది. అక్కడక్కడ పాచ్ వర్క్స్ వున్నాయి. నేను నిజామాబాదులో వుండే ఇంజనీరుకుకూడా వ్రాశాను యింతవరకూ ఆ పని తీసుకోలేదు. మెదక్‌నుంచి నిజాంసాగర్‌కు 27 సంవత్సరాలక్రితం వేసిన రోడ్డు యిప్పటి వరకూ అట్లాగే వున్నది. దానిపైన మొరంకూడా వేసినపాపాన పోలేదు. అది టూరిస్టు సెంటర్‌కూడాను దానిని తొందరగా బాగుచేయాలని కోరుతున్నాను. ఎస్టిమేట్సు వేశారు, ఆ తరువాత ఏమి చేశారు? ఈ పనులు చేసినట్లయితే నిరుద్యోగ సమస్యకూడా కొంతవరకు పరిష్కారమవుతుంది. కామారెడ్డినుంచి ఎల్లారెడ్డివరకూ వున్న రోడ్డులో చాలా కర్వ్స్ వున్నాయి దానివల్ల యాక్సిడెంట్సు జరుగుతూ వుంటాయి. దానివి స్ట్రెయిట్ రోడ్డు ఎందుకు చేయకూడదు? కాంపెన్సేషనుకూడా యివ్వనక్కర లేదు, ఆదంతా గవర్నమెంటు ఫారెస్టు లాండు.

నేషనల్ రోడ్ల విషయంకూడా సరిగా లేదు వాటిని గురించికూడా శ్రద్ధ తీసుకోవాలి. రైల్వే గేట్సు దగ్గర—ఉదాహరణకు బేగంపేట తీసుకుంటే అటుప్రక్కనా యిటుప్రక్కనా కూడా వందలకొలదీ సైకిల్సు, మోటారుసైకిల్సు, కార్లు, బస్సులు, లారీలు ఎప్పుడూ ఆగిపోయి వుంటాయి ఒక ట్రెయిను పోయేటప్పటికి యింకొక ట్రెయిను వస్తుంది. నికిందరాబాదు హాస్పిటలుకు గర్భిణీ స్త్రీని కారులో తీసుకు వెళ్ళాలంటే కారులోనే పురుడు వచ్చే పరిస్థితి వున్నది. నేనొకసారి తాడేపల్లిగూడెం వెళ్ళాను. ఒక సైడు కారులు విడిచేటప్పటికి సైము అయిపోయింది, యింకొక ట్రెయిను వచ్చింది. ట్రాఫిక్ గంటలు తరబడి ఆగవలసివస్తున్నది.

కాకినాడ పోర్టుకోసం సెంట్రల్ గవర్నమెంటునుంచి 100 లక్షల రూపాయలు వచ్చాయంటున్నారు. వస్తే అందులో ఎంత ఖర్చు చేశారు? 77—78వ సంవత్సరంలో దానిని కంప్లీటు చేయాలని గోలె కమిషను రిపోర్టు వున్నది. ఎప్పుడు చేస్తున్నారు?

రోడ్స్ లీడింగ్ టు షుగర్ ఫ్యాక్టరీస్ అన్నారు, వాటికి ఖర్చు చేస్తున్నామన్నారు, బాగానే వున్నది. ఎగ్జిస్టింగ్ లెవెల్ క్రాసింగ్సు వద్ద అండర్ బ్రిడ్జస్, రోడ్సు నిర్మాణం అన్నారు. మొత్తంమీద ఈ నోటును నేను అపోజ్ చేస్తున్నాను. ఇందులో తెలంగాణా విషయంలో ఏమీ లేదు, ఆంధ్రప్రాంతంలోనే ఖర్చు చేసినట్లుగా వారిచ్చిన నోటులోనే ఉన్నది

శ్రీ జె వెంగళరావు :—కాకినాడ పోర్టు ఆంధ్రలో ఉన్నది. తెలంగాణాలో పోర్టు ఎక్కడ పెట్టమంటారు?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—తెలంగాణా నేను పుట్టి, పెరిగి, చదువుకున్న దేశం. నన్ను యింత పెద్ద చేసినది తెలంగాణా. అటువంటి తెలంగాణా గురించి నాకు తెలియదని ముఖ్యమంత్రిగారనడం చూస్తే నాకు విచారకరంగా వున్నది రోడ్సు విషయంలో .

శ్రీ సి హెచ్. వెంకటరావు :—ప్రాంతీయ విభేదాలు లేకుండా అన్ని రోడ్సూ వున్నాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —అక్కడ ఒకటి, యిక్కడ ఒకటి—ఏడిచేవారి కళ్లు తుడిచినట్లుగా యిచ్చారు. నాకు డిటెయిల్స్ యివ్వాలి. ఈ విధంగా చేయడానికి మేము ఒప్పుకోము. కాకినాడ పోర్టు విషయంలో అన్యాయం జరిగినా నేను వ్యతిరేకిస్తాను. తెలంగాణాలో సర్ప్లస్ బడ్జట్ వున్నప్పటికి కూడా—ముఖ్యమంత్రిగారు యిక్కడ పోర్టు ఎక్కడవుంది అంటే ఏమి చెప్పాలి? ఇవన్నీ నేను ఒప్పుకోను. డిటైల్స్ ఇస్తాం అంటున్నారు కదా. ఇందులో ఎంత ఖర్చు చేసారు? కేంద్ర ప్రభుత్వం ప్రతీదానికి ఇస్తూనే ఉంది. ఆరు సూత్రాల ఫార్ములా క్రింద 90 కోట్లు వస్తాయి అన్నారు ఎన్ని కోట్లు వచ్చాయి? ఎంత ఖర్చు చేసారు? ఈ వివరాలన్నీ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను 1-00 p m

శ్రీ ఎమ్ ఓంకార్ :— అధ్యక్షా, ఈ బడ్జెటు మొత్తం పరిశీలిస్తే ఒక సామెత గుర్తుకు వస్తుంది.—ఊర్ రే ఊర్ తేరీ కాన్సీ కల్ సీధీ అన్నట్లు ఉంది. దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక సంక్షోభం ఇందులోకూడా మనకు కనిపిస్తున్నది. భౌతిక కారణాలు అంటే 18178 మైళ్ల నిడివి కలిగిన రోడ్లలో 72 శాతం ఇప్పటికి డాంబరు రోడ్డు. దాని మెయింటెనెన్స్‌కు 1974 లో టెక్నికల్ గ్రూపు చెప్పిన సలహా ప్రకారం ప్రతి సంవత్సరం 11 కోట్ల 61 లక్షలు కావాలి దానికి బదులుగా 8 కోట్ల 82 లక్షలు మాత్రమే కేటాయిస్తున్నాం 1969 లోనే వాటి ట్రాఫిక్ వత్తిడి తట్టుకోడానికి కాస్టు సర్వేను, థిక్ నెస్ స్ట్రెంథెన్ చేయడానికి 276 కోట్ల 87 లక్షలు అవసరమని డిపార్టుమెంటు వారు రికమెండ్ చేసారు. దానిని ఈ రోజువరకు ఆలోచించలేదు. 1973 లో ఆరవ ఫైనాన్సు కమిషను వారు 10 కోట్లు 44 లక్షలు ఇవ్వాలి అన్నారు. పాత ధరలు ప్రకారం చెప్పింది అది మెట్రిక్ టన్ రు. 500 లుండేది ఈ రోజున రు. 900 లైనది. 1973 లో 6 కోట్లు 84 లక్షలు కేటాయించి 1974 లో వారు 9 కోట్లు ఇస్తామని చెప్పి 3 కోట్ల 61 లక్షలు మాత్రమే ఇచ్చినట్లు బడ్జెటులో చూపించారు. ప్రణాళికా వ్యయంలో ఐదవ ప్రణాళికలో కనీసం 25 కోట్ల రూపాయిలైనా ఉండాలని సూచిస్తే

వర్కింగ్ గ్రూపు వారు 18 కోట్లకు తగ్గించారు బడ్జెటు ప్రొవిజనులో సంవత్సరానికి రెండుకోట్లు కంటె ఎక్కువ ఇవ్వడం లేదు. మొత్తానికి 10 కోట్లు మాత్రం అవుతున్నాయి డిపార్టుమెంటు వద్ద కావలసిన డబ్బు లేదనేది వాస్తవమైన విషయంగా కనబడుతుంది ఇక ఇందులో కరప్షన్ ఎంతగా పేరుకొని ఉన్నది అనే విషయం వచ్చినప్పుడు డిపార్టుమెంటు అసమర్థతను చూసినప్పుడు అది మరొక అంశము డిపార్టుమెంటు క్రింద 18 రకాల మెషినరీలు ఉన్నాయి వాటి మెయింటెనెన్స్‌కు కోటి రూపాయలు కావాలి అన్నారు దానిని ఫార్వైడ్ చేయడానికి డబ్బు లేకపోయింది కాని 80 లక్షల రూపాయలు ఇతర కంట్రాక్టర్లకు అప్పుగా ఇవ్వడానికి డబ్బు వచ్చింది అట్లాగే ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావలసిన ఫండు సరిగా రావడం లేదనే విషయం యథార్థం దీనిని తట్టుకోడానికి సరైన ఏర్పాట్లు జరగడం లేదని మనవిచేస్తున్నాను రైల్వే సేఫ్టీకి ఎక్కడైనా బ్రిడ్జిలు కడితే 50 శాతం అర్బు వారు ఇస్తున్నారు, 50 శాతం రాష్ట్రం భరించాలి 75 శాతం కేంద్రం భరించేటట్లు చేయవలసి ఉంది ఈ డిపార్టుమెంటులో కంట్రాక్టర్లు, ఆఫీసర్లు ఎక్కడికక్కడ కొల్యూడై ఉన్నారు అంతా పర్సంటేజిల ప్రకారం పనులు సాగిస్తున్నారు ఇప్పుడున్న స్టాండర్డ్సు మెయింటేన్ చేయలేక పోతున్నారు బ్రిటిషు వారి కాలంలో నైజాం కాలంలో ఉన్నంత గట్టిగా ఇప్పుడు రోడ్లు ఉండడం లేదు. రోలింగ్, కన్సాలిడేట్ చేయడం, నీరు పోయడం చేయవలసినట్లుగా చేయడం లేదు మేము కళ్లారా చూసాం—రోడ్డు మీద మెటీరియల్ కలెక్టు చేస్తారు. తరువాత కంకర వేసి మెటలింగ్ చేయలేపోతున్నారు మెటీరియల్ కలెక్షన్‌లో ఎక్కువ లాభం, తరువాత కన్సాలిడేషన్‌లో తక్కువ లాభం వస్తుంది. మొత్తం పని చేసిన తరువాతనే బిల్లు ఇచ్చే పద్ధతి పెడితే తప్ప లాభం లేదు. బిల్డింగ్స్ నిర్మాణం డిపార్టుమెంటు ఏ విధంగా చేస్తున్నదో అదే విధంగా రోడ్లను కూడా డిపార్టుమెంటు తీసుకుని చేస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని మనవిచేస్తున్నాను. నైజాం కాలంలో ఒక ఆచారం ఉండేది రోడ్ల పెంబడి చెట్లు పెంచడం ఉండేది ఎవెన్యూ ట్రీస్ అటారు ఇప్పుడైనా ఆ విధంగా పెంచవలసి ఉంది గాంగ్ కూలీల సమస్య ఉంది. వారి సర్వీసెస్‌ను ప్రొవిన్షియలైజ్ చేయవలసిన అవసరం ఉంది వర్క్ షాప్స్‌ను స్ట్రెంథెన్ చేయాలి. షుగర్ కేన్ సెస్సును జనరల్ రివెన్యూలలో కలపకుండా రోడ్ల డెవలప్‌మెంటు కోసం ఉపయోగించవలసిన అవసరంఉంది. మొత్తం మన రాష్ట్రంలో పాగించవలసిన ప్లాన్ విషయంలో డిపార్టుమెంటుకునరైన అవగాహన లేదనిపిస్తున్నది మనకు మహారాష్ట్రకు బోర్డరులో వకువు వాగు అవి ఉంది. అక్కడ ఒక బ్రిడ్జి ఉంది. ఇంటర్ స్టేటు ఫండు తీసుకుని దానిని డెవలప్ చేయాలనే సూచన మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి మొదట పోయింది. తరువాత మనవారు పంపారు. అంత నిర్లక్ష్యంగా ఉన్నారన్న మాట. పైనుంచి క్రిందవరకు వ్యాపించిన కరప్షన్‌ను ఇరాడికేట్ చేయడం ఈ భూస్వామ్య ప్రభుత్వం వల్ల జరుగుతుందని నేను అనుకోడం లేదు ఐనప్పటికి ప్రయత్నం సాగించవలసి ఉంది.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్ష, రహదారుల విషయంలో మంత్రిగారు తమిళనాడు మొదలైన ఇతర రాష్ట్రాలకు వెళ్లి చూస్తే మన రహదారులు ఎట్లా

చేసుకోవాలో వారికి గుర్తుకు వస్తుంది. వారికి అనుభవం ఉన్నా చేయడానికి వీలుండడం లేదు హైదరాబాదు నుంచి విశాఖపట్నం మంత్రి గారు కారులో ప్రయాణం చేయాలని కోరుతున్నాను వారికి జ్వరం లేకపోయినా జ్వరం వస్తుందో లేదో చూడవలసిందిగా కోరుతున్నాను లేని కడుపు నొప్పికి రహదారులు అవకాశం కలిగిస్తున్నాయి ఇప్పుడు ఎన్ హెచ్-5 నిర్మిస్తున్నారు రెండు గ్రామాల ప్రక్కనుంచి పోవడంవల్ల కొన్ని కుటుంబాలకు అన్యాయం జరిగింది మనం పోషలిజం అని ఎంతో చెప్పుకొంటున్నాము తిక్కవారిపాలెంవద్ద నష్టపడిన కుటుంబాలకు జాగా చూపకుండా ఉండడం న్యాయ కాదు ఓవర్ బ్రిడ్జిల విషయంలో క్రొత్తవి చేస్తారో లేదో తెలియదు కాని వెనుక శాంక్షనైనవి ఇంకా ప్రారంభం కానివి ఉన్నాయంటే అది ప్రభుత్వం చేతకానితనమో బద్ధకమో ఏమి అనుకోవాలో అర్థం కావడం లేదు ఉదాహరణకు ఖమ్మంలో కమానేపేటు బజారు ఉంది. అక్కడ నుంచి ఓవర్ బ్రిడ్జి వేయాలని ఎప్పటినుంచో అడగడం ఐదవ ప్రణాళికలో 25 లక్షలు శాంక్షన్ కావడం జరిగింది క్రిందటి సమావేశంలో మంత్రి గారు చెప్పిన మాటలు, చేసిన వాగ్దానం మరచిపోయారా అని అడుగుతున్నాను లేదని చెయ్యి ఊపుతున్నాను.

శ్రీ జె వెంగళరావు —ఖమ్మంలో ఓవర్ బ్రిడ్జి ఎప్పుడో కట్టారు.

శ్రీ పి సన్యాసిరావు — కమాన్ బజారు విషయం నేను చెబుతున్నాను నేను 1 10 p m చెబుతుంటే మధ్య కలుగచేసుకుని నాకు ఖమ్మం అంటే తెలియదని చెప్పి ముఖ్యమంత్రి గారు డైవర్ట్ చేయడానికి చూస్తున్నారు. నా రెండు నిముషాలు ఇట్లా పోయాయి. ఇక దేవరకొండకి నాలుగుమైళ్ళ దూరంలో ఒక బ్రిడ్జి కట్టవలసి ఉంది. ఆ బ్రిడ్జి లేకపోవడంవల్ల రమారమి బస్సులు నిడవడం అతి కష్టంగా ఉంది బ్రిడ్జి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా మంచిది అదికూడా 5 వ ప్లానులో చేర్చబడినది. విశాఖపట్టణం దగ్గర గోపాలపట్టణం ఉంది రమారమి 10-15 గ్రామాలనుంచి వస్తుంటారు. డి బి కె రైల్వే కట్టిన తరువాత యిటూ అటూ ఆరులైన్లు వేశారు. బండ్లు వచ్చి మూడు మైళ్ళు దూరంగా తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది.

శ్రీ సి హెచ్. వెంకటరావు :— దేవరకొండ దగ్గర ఏ బ్రిడ్జి అన్నారు ?

శ్రీ పి సన్యాసిరావు :—మైనంపల్లి బ్రిడ్జిగురించి చెప్పాను అది వెంటనే కట్టాలని కోరుతున్నాను విశాఖపట్టణం పోర్టులో టమిలియన్లు ఆఫీసర్లుగా ఉన్నారు. అక్కడ కరక్కాయ పగైరా సామానులు విదేశాలకు ఎగుమతి కావడం జరుగుతున్నది. ఇప్పుడు టమిలియన్ ఆఫీసరు యిక్కడ చోటులేదు అనే కారణంచేత మదరాసుకు తరలించడం జరుగుతున్నది టుబాకో విషయంకూడా అదే జరుగుతున్నది అదంతా మన పోర్టునుంచే ఎగుమతి అయేటట్లు మంత్రిగారు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఇక ఎన్ ఎం ఆర్ సిబ్బంది ఉంది. నిజంగా ఆర్ అండ్ బి మంత్రిగారి సైన్యం అది ఎవరైనా రోడ్లువని చేస్తున్నారంటే ప్రొద్దుటి నుంచి 7 గంటలనుంచి సాయంత్రం 6 గంటలవరకు రోడ్లకు ఏవిధమైన నష్టం కలుగకుండా చేసేది వాళ్ళే. ఎవరైతే తింటున్నారో వారికే యిష్టం వచ్చినట్లు ప్రమోషన్లు యిస్తున్నారు. ప్రొద్దుననుంచి సాయంత్రంవరకు కష్టపడి పనిచేసేవారికి ఏమీ యివ్వడంలేదు. ఎన్.ఎం.ఆర్. సిబ్బంది గురించి యిప్పటికైనా ప్రత్యేకంగా

ఆలోచించి వారిని పర్మనెంటు చేసి న్యాయమైన వేతనాలు ఇతర సౌకర్యాలు కలిగి చాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ కె రంగదాసు :—అధ్యక్ష, ఈ డిమాండు దాదాపు 30 కోట్లకు సంబంధించిన డిమాండు. మూడు గంటలుకూడా జరగకుండా త్వరగా ముగిస్తున్నారు. కారణం తెలియదు మంత్రిగారు చాలా అదృష్టవంతులు పని జరగకపోయినా మొత్తంమీద పని సరిగానే నడిచిపోతున్నది. వారు యిచ్చిన నోటులో చూస్తే 1972లో సిమెంటు కాంక్రీటు రోడ్డు 320 కిలోమీటర్లు ఉంటే 1973 వచ్చేసరికి 301 కి వచ్చింది ఇది ఇంప్రూవ్‌మెంటు వారి పైములో బ్లాక్ టాప్ రోడ్సు చూస్తే 14.726 ఉండేది 15 189 కి వచ్చింది వాటర్ మెకడం రోడ్స్ 4778 ఉండేది 4174 కి వచ్చింది ఎందుకిట్లా అయినవో అర్థం కాలేదు. నేషనల్ హైవేస్‌లో బ్లాక్ టాప్ రోడ్డు మొత్తంమీద వారు మంత్రి అయిన తరువాత 4 కిలోమీటర్లు హెచ్చు చేయగలిగారు. అది చాలా ప్రశంసించాలి రోడ్డు గురించి చెబుతూ కడుపునొప్పి లేనివారికి నొప్పి వస్తుందని సన్యాసిరావుగారు చెప్పినవన్నీ నిజమేకాని వారు గాంగ్ గురించి చెబుతూ వాగ ఉదయంనుంచి సాయంత్రం వరకు పని చేస్తున్నారు, వారిని పర్మనెంటు చేయాలన్నారు వారి జీతం పెంచవచ్చు పర్మనెంటు చేయవచ్చు. కాని వారు 15-20 తట్టలు మన్ను గుంతలో వేయడంలేదు వారి జీతం పెంచవద్దని నేను అననుకాని వారు పనిమాత్రం చేయడంలేదు పనిచేయకుండా ఎన్‌కరేజి చేయాలనుకుంటే అది సబబైన పనికాదు ఇవ్వండి ఎక్కువ, పనిమాత్రం ఖచ్చితంగా తీసుకోండి. ఏ రోడ్డు తీసుకున్నా తారురోడ్డు చూడండి సిమెంటు రోడ్డు చూడండి మెటలు రోడ్డు చూడండి గుంతలు విపరీతంగా ఉ టాయి యాక్సిడెంట్సు విపరీతంగా జరుగుతున్నవి వాటికి కారకులు డిపార్టుమెంటు అనాలా, డిపార్టుమెంటు పోషిస్తున్న కంట్రాక్టర్సు అనాలా లేక ఈ గాంగువారు అనాలా, దీనికి మంత్రిగారు సమాధానం చెప్పవలసి ఉంటుంది.

శ్రీ పి. సన్యాసిరావు —గాంగువారు ఏ పని చెబితే ఆ పని చేస్తారు. వారిది ఏముంది?

శ్రీ కె రంగదాస్ :—తాలూకా కేంద్రాలకు రోడ్సు తీసుకుంటే కనీసం తాలూకా కేంద్రాలకు బ్లాక్ టాప్ రోడ్స్ ప్రతిదానికి ఉండవలసిన పద్ధతి ఉంది. మనకు స్వతంత్ర్యం వచ్చి 27 సంవత్సరాలు అయినప్పటికికూడా ఈరోజువరకు తాలూకా కేంద్రాలకు బ్లాక్ టాప్ రోడ్సు లేవంటే చాలా సిగ్గుచేటైన విషయం ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు యింత ఉదాసీనం కలిగి ఉందో అర్థం కావడంలేదు. ట్రంక్ రోడ్సు యొక్క దుస్థితి గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే. వాటిని వైడెన్ చేసేదానిలో గాని లేదా వాటిని ఎక్కువగా పొడిగించే దానికి గాని అవకాశం లేకుండా పోతున్నది పైగా మంత్రిగారు ఒక దానికి చాలా శాటిస్‌ఫాక్షన్ వెల్లడించారు. భారత ప్రభుత్వం మనకు డబ్బు ఏదో 24 లక్షలో 25 లక్షలో కేటాయించారని దానికి ఈ ప్రభుత్వం తరపున చాలా సంతోషం వెల్లడించారు. 25 లక్షల రూపాయలు మనకు యిస్తే దానిలో మనం ఖర్చు తక్కువ చేసుకున్నా ఏది ఎట్లా ఉన్నా భారత ప్రభుత్వం భిక్షం యిస్తున్నదా?

